అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :30 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ ఆదివారం- 02 - నవంబర్- 2025

## ఛత్తీస్‌గఢ్ లో ప్రధాని మోదీ పర్యటన

నవ రాయ్‌పూర్‌లో సత్యసాయి గుండె ఆసుపత్రి సందర్శన

గుండె ఆపరేషన్లతో కోలుకున్న 2,500 మంది చిన్నారులతో ముఖాముఖి

ప్రధానిని కలవడంపై చిన్నారులు ఆనందం, ఉత్సాహం



ఢిల్లి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఛత్తీస్‌గఢ్ పర్యటనలో భాగంగా నవ రాయ్‌పూర్‌లో భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. 'దిల్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ హాస్పిటల్‌ను ఆయన సందర్శించారు. 'గిఫ్ట్ ఆఫ్ లైఫ్' కార్యక్రమం కింద ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించుకుని కొత్త జీవితం పొందిన సుమారు 2,500 మంది చిన్నారులతో ప్రధాని ముచ్చటించారు. ఈ సందర్భంగా చిన్నారుల కేరింతలు, నవ్వులతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. ప్రధాని మోదీ వారి వద్దకు వెళ్లి చదువు, ఆరోగ్యం, మిగతా..2లో

## విద్యార్థులతో ముచ్చటించిన నారా భువనేశ్వరి

ఎన్టీఆర్ ట్రస్ట్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భువనేశ్వరి సందడి

ఎన్టీఆర్ కుటీరంలో జరిగే స్పోర్ట్స్ ఫెస్ట్‌ను ప్రారంభించిన నారా భువనేశ్వరి



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ పాఠశాలలో ఆమె విద్యార్థులతో సరదాగా గడిపారు. రెండు జట్ల మధ్య మ్యాచ్ కోసం టాస్ వేశారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఆ తర్వాత వారితో కలిసి ఉత్సాహంగా వాలీబాల్ ఆడారు. హైదరాబాద్ సమీపంలోని మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్‌లో ఉన్న ఎన్టీఆర్ కుటీరంలో మూడు రోజుల పాటు జరిగే ఎన్టీఆర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఫెస్ట్ పోటీలు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమయ్యాయి. మిగతా..2లో

## సలహాలు ఇవ్వకుండా విమర్శలు చేస్తారా



- ప్రతిపక్షంలో ఉన్నా.. అధికార పక్షంలో ఉన్నా ప్రజల కష్టాల్లో వెన్నంటి ఉండే నాయకుడు చంద్రబాబు అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.
- గతంలో ప్రతిపక్షనేతగా నెల్లూరు జిల్లాలో తుఫాను వస్తే ప్రజలకు భరోసా ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు అని గుర్తుచేశారు.

నంద్యాల, నవంబర్ 1: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం నాడు నంద్యాల కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మిగతా..2లో

## ప్రతీ సంక్షోభం ఓ అవకాశం
## టీమ్ స్పిరిట్‌తో తుపానును ఎదుర్కొన్నాం

- మొంథా తుపానులో ఉత్తమ సేవలు అందించిన వారికి సీఎం అభినందన
- సైక్లోన్ మొంథా ఫైటర్లుగా గౌరవిస్తూ సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రదానం
- అనుభవాన్ని ముున్ముందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందిద్దామని వెల్లడించారు.



అమరావతి : మొంథా తుపాన్?ను టీమ్ స్పిరిట్‌తో సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపైనా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగానికి పిలుపునిచ్చారు. ప్రతీ సంక్షోభం ఓ అవకాశం అన్న సీఎం ఈసారి తుపాను నష్టాన్ని తగ్గించగలిగామని తెలిపారు. అనుభవాన్ని ముున్ముందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందిద్దామని వెల్లడించారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సైక్లోన్ మొంథా ఫైటర్ల అభినందన కార్యక్రమం నిర్వహించారు. మొంథా తుపాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన 137 మందికి మెమొంటోలు, సర్టిఫికెట్లను సీఎం అందించారు. తుపాన్ నష్టాన్ని తగ్గించగలిగిన రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అద్భుతంగా పని చేశారని కితాబిచ్చారు. ఈ సైక్లోన్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయ పరుచుకుంటూ ముందుకెళ్తుందనే మిగతా..2లో

## యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలి

- నేటి యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు.
- కడప జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు.



కడప, నవంబర్ 1: నేటి యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. కడప జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూనివర్సిటీ విద్యార్థులతో ముచ్చటించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. దేశం బలోపేతం కావాలంటే, యువత తమలో ఉన్న శక్తి సామర్థ్యాలను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకోవడం అత్యవసరమని చెప్పారు. మన మహనీయులు, ముఖ్యంగా నవభారత నిర్మాత సర్దార్ పటేల్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. యువత తమ వ్యక్తిత్వాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి, యోగి వేమన బోధనలు మార్గదర్శకాలని పేర్కొన్నారు. సరళమైన పదాలతో పద్యాల ద్వారా ఆయన బోధించిన జీవిత సత్యాలను మిగతా..2లో

## ఇంగ్లీష్, హిందీ భాషలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు

- ఆ భాషలు దక్షిణాది రాష్ట్రాల్లో పిల్లల నైపుణ్యాలను బలహీనపరుస్తున్నాయని వ్యాఖ్య
- విద్యా సంస్థల్లో మాతృభాషను ప్రోత్సహించేలా కేంద్రం చట్టం తేవాలని డిమాండ్
- అభివృద్ధి చెందిన దేశాల్లో పిల్లలు మాతృభాషలోనే నేర్చుకుంటారన్న సిద్ధరామయ్య



దక్షిణాది రాష్ట్రాల్లో హిందీ, ఇంగ్లీష్ భాషలు పిల్లల నైపుణ్యాలను బలహీనపరుస్తున్నాయని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. విద్యాసంస్థల్లో మాతృభాషను ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, దక్షిణాది రాష్ట్రాలకు హిందీ భాష విషయంలో మాటల యుద్ధం కొనసాగుతున్న తరుణంలో సిద్ధరామయ్య చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కర్ణాటక రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కర్ణాటకపై సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తూ హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. మిగతా..2లో

## అప్పుడు అవమానం, ఇప్పుడు గౌరవం..




- బీహార్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు నితీశ్ వీడియో సందేశం
- ఒకప్పుడు బీహారీ అంటే అవమానంగా చూసేవారని వ్యాఖ్య
- 2005 నుంచి నిజాయతీగా, కష్టపడి పనిచేశానన్న సీఎం

## ఇంతమంది భక్తులు వస్తారని ఊహించలేదు'
## తొక్కిసలాటపై స్పందించిన ఆలయ నిర్వాహకుడు

- కాశీబుగ్గ ఘటనపై స్పందించిన ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్‌పండా
- ఇంతమంది వస్తారని తెలియక పోలీసులకు సమాచారం ఇవ్వలేదని వెల్లడి
- "భక్తులకు ప్రసాద వితరణ చేసి పంపిస్తాను. ఇలా జరుగుతుందని ఊహించలేదు.




శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్‌పండా స్పందించారు. సాధారణంగా ఆలయానికి రెండు వేల మంది వరకు భక్తులు వస్తుంటారని, ఇంత పెద్ద సంఖ్యలో వస్తారని ఊహించలేదని తెలిపారు. "భక్తులకు ప్రసాద వితరణ చేసి పంపిస్తాను. ఇలా జరుగుతుందని ఊహించలేదు. ఇంత మంది వస్తారని తెలియక పోలీసులకు సమాచారం ఇవ్వలేదు" అని అన్నారు. ఆలయంలోనే హరిముకుంద్ పండాతో కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. అనంతరం బాధితులు చికిత్స పొందుతున్న ఆస్పత్రికి వెళ్లారు. ప్రస్తుతం ఆలయ పరిసరాలను పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆలయ ఆవరణలోనే హరిముకుంద్‌పండా కూడా ఉన్నారు. మిగతా..2లో

## కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారు




- కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ వాళ్లు గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని కేటీఆర్ ఫైర్ అయ్యారు.
- ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు.

## కాశీబుగ్గలో పెను విషాదం...
## రూ.15 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాం

కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట, 9 మంది మృతి

అంచనాలకు మించి భక్తులు తరలిరావడమే ప్రమాదానికి కారణం

క్షతగాత్రులను పరామర్శించి, ఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రులు



అమరావతి : శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటనలో మరో 16 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఏకాదశి కావడంతో ఆలయానికి ఊహించని రీతిలో భక్తులు పోటెత్తడమే ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. విషాద వార్త తెలిసిన వెంటనే రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులతో కలిసి హుటాహుటిన కాశీబుగ్గకు చేరుకున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పలాసలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వెళ్లి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని, అవసరమైతే మెరుగైన ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.15 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.3 లక్షలు అందజేస్తామన్నారు. తక్షణ ఖర్చుల కోసం మృతుల కుటుంబాలకు రూ.10 వేల చొప్పున అందజేశామని వివరించారు. ఈ ఘటనపై ప్రధాని కార్యాలయానికి కూడా సమాచారం అందించామని, వారు కూడా స్పందించి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున సాయం ప్రకటించారని లోకేశ్ తెలిపారు. మృతుల్లో ముగ్గురు తెలుగుదేశం పార్టీ సభ్యులు ఉన్నారని, పార్టీ ప్రమాద బీమా పథకం ద్వారా వారి కుటుంబాలకు అదనంగా రూ.5 లక్షల చొప్పున సాయం అందిస్తామని వెల్లడించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంచలన ఆరోపణలు చేసిన కల్వకుంట్ల కవిత



తన భర్త ఫోన్ ట్యాప్ చేశారన్న కవిత

ఎవరైనా బావ ఫోన్ ట్యాప్ చేస్తారా అని ప్రశ్న

అవమానించినందు వల్లే పార్టీకి దూరమయ్యానని వెల్లడి

హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తన భర్త ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. సొంత బావ ఫోన్‌ను కూడా ట్యాప్ చేస్తారా అని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన వార్తలు వినగానే తనకు ఏదోలా అనిపించేదని ఆమె అన్నారు. 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్‌లో తాను ఎన్నో అవమానాలకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## ఇంగ్లీష్, హిందీ భాషలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు

అభివృద్ధి చెందిన దేశాలలో పిల్లలు తమ మాతృభాషలోనే విద్యను అభ్యసిస్తారని, మన దేశంలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఇంగ్లీష్, హిందీ భాషలు పిల్లల నైపుణ్యాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాషను బోధనా మాధ్యమంగా ప్రవేశపెడుతూ కేంద్రం చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య విషయంలో కన్నడ భాష పట్ల జరుగుతున్న నిర్లక్ష్యం రాష్ట్రంలో అనేక సమస్యలకు కారణమవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. హిందీ, సంస్కృత భాషాభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న కేంద్రం, దేశంలోని ఇతర మాతృభాషల అభివృద్ధికి మాత్రం గ్రాంట్లు మంజూరు చేయడం లేదని ఆయన ఆరోపించారు. కన్నడను వ్యతిరేకించే వారిని రాష్ట్ర ప్రజలు కూడా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి రూ. 4.5 లక్షల కోట్ల ఆదాయం వెళుతున్నప్పటికీ, కేంద్రం నుంచి మాత్రం కర్ణాటక అభివృద్ధికి తగిన నిధులు రావడం లేదని ఆయన ఆరోపించారు.

## సలహాలు ఇవ్వకుండా విమర్శలు చేస్తారా

ఇంత పెద్ద విపత్తు వస్తే ప్రతిపక్ష నేత ప్రభుత్వానికి తన సలహాలు, సూచనలు అందజేయాల్సింది పోయి.. విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికార పక్షంలో ఉన్నా ప్రజల కష్టాల్లో వెన్నంటి ఉండే నాయకుడు చంద్రబాబు అని అన్నారు. గతంలో ప్రతిపక్షనేతగా నెల్లూరు జిల్లాలో తుఫాను వస్తే ప్రజలకు భరోసా ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు అని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి హోదాలోనూ తన అనుభవంతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ముందుండి నడిపిస్తున్న వ్యక్తి చంద్రబాబు అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రశంసించారు. ఎక్కడో బెంగుళూరులో ఉండి.. నేడు వైసీపీ నేతలతో రివ్యూ పెట్టి మాట్లాడటం జగన్ కు సరైన పద్ధతి కాదన్నారు. తమ నాయకుడు, ప్రభుత్వం, అధికారుల గురించి మాట్లాడే అర్హత జగన్ మోహన్ రెడ్డికి లేదని ఆగ్రహించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్.. కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడడం నిజంగా దౌర్భాగ్యమన్నారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా ప్రజల్లోకి వెళ్లి తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాల్సిన బాధ్యత జగన్‌కు లేదా అని ప్రశ్నించారు. రాత్రికి తాడేపల్లి వచ్చి.. తెల్లవారగానే బెంగళూరుకు పారిపోయే జగన్ రెడ్డి మాటలు చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందంటూ ఎద్దేవా చేశారు. తమది ప్రజా ప్రభుత్వమని, రైతు ప్రభుత్వమని, అనుకూల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో వెన్నంటే నిలిచే ప్రభుత్వమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలి

వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందం భేటీ

అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మౌద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

మరోవైపు.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలి

ఆకళింపు చేసుకుంటే ఉన్నతమైన వ్యక్తి త్వం రూపుదిద్దుకుంటుందని దిశానిర్దేశం చేశారు. యువత మాతృభాష, భారతీయ సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాగా ఇవాళ ఆయన కడపకు చేరుకున్నారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ జేసీ అదితి సింగ్, అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు ఆయనకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. కాసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు.

## ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంచలన ఆరోపణలు చేసిన కల్వకుంట్ల కవిత

అన్యాయం జరిగితే భరిస్తాను... కానీ అవమానాన్ని మాత్రం సహించబోనని అన్నారు. ఆత్మగౌరవం కోసమే తాను పార్టీతో విభేదించానని ఆమె పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చాలామంది అసంతృప్తితో ఉన్నారని కవిత అన్నారు. తాను పార్టీ నుంచి బయటకు వచ్చాక వారు తనకు టచ్‌లోకి వచ్చారని ఆమె వెల్లడించారు. 'జనం బాట'లో పాత బీఆర్ఎస్ కేడర్ తనతో మాట్లాడుతోందని చెప్పారు. తెలంగాణలో రాజకీయ శూన్యత ఉందని కవిత అభిప్రాయపడ్డారు.

## ఛత్తీస్‌గఢ్ లో ప్రధాని మోదీ పర్యటన

భవిష్యత్ లక్ష్యాల గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయనతో మాట్లాడిన చిన్నారులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. "ప్రధాని మోదీని కలవడం నాకు చాలా సంతోషంగా అనిపించింది" అని వారణాసికి చెందిన కృష్ణ విశ్వకర్మ ఆనందంగా చెప్పాడు. "మోదీ గారు నా పేరు అడిగి, దాన్ని మళ్లీ పలికారు. ఏ క్లాస్ చదువుతున్నావని కూడా అడిగారు. ఆ క్షణాన్ని ఎప్పటికీ మర్చిపోలేను" అని ఆయుషి సూర్యవంశి అనే బాలిక గుర్తుచేసుకుంది. "ఆయన చాలా మంచివారు" అని యాషిక అనే చిన్నారి ఉత్సాహంగా చెప్పింది. 2017లో ఆపరేషన్ చేయించుకున్న కావ్య మిశ్రా మాట్లాడుతూ, "ప్రధానిని కలవడం నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది" అని తెలిపింది. వేలాది మంది చిన్నారులకు ఉచితంగా గుె సంబంధిత చికిత్స అందిస్తూ పునర్జన్మ ప్రసాదిస్తున్న ఆసుపత్రి యాజమాన్యాన్ని, వైద్యులను, నర్సులను ప్రధాని మనస్ఫూర్తిగా అభినందించారు. వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేసిన 'శాంతి శిఖర్' ఆధ్యాత్మిక కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం, నవ రాయ్‌పూర్‌లోని నూతన ఛత్తీస్‌గఢ్ శాసనసభ భవనంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ భవనాన్ని సౌరశక్తి, వర్షపు నీటి సంరక్షణ వంటి పర్యావరణ హితమైన పద్ధతులతో నిర్మించారు. అంతకుముందు, రాష్ట్ర రజతోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లిలాంటిదని అన్నారు. "మన గిరిజన సమాజం తరతరాలుగా ప్రజాస్వామ్య సంప్రదాయాలను నిలబెట్టింది. బస్తర్‌లోని మురియా దర్బార్ సంస్కృతి దీనికి నిదర్శనం. ఈ సంప్రదాయానికి కొత్త విధానసభలో చోటు కల్పించడం సంతోషంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు.


## హైదరాబాద్ స్కూల్లో విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన నారా భువనేశ్వరి



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్‌గా కాకుండా ఒక అమ్మలాంటి వ్యక్తిగా వ్యవ హరిస్తున్నానని అన్నారు. తమ ట్రస్ట్ సంపద కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడుతోందని తెలిపారు. దేశానికి సేవ చేసే పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుకునే సమయంలోనే జీవితంపై అవగాహన పెంచుకుని ముందుకు సాగాలని సూచించారు. ఎన్ని అవరోధాలు వచ్చినా వెనక్కి చూడకుండా ముందుకు సాగడమే లక్ష్యంగా విద్యార్థి దశలోనే ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆమె అన్నారు. ఈ క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాదని, మీ భవిష్యత్తు కలలకు వేదిక అని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌లో చదువుకున్న విద్యార్థులు దేశవిదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని, వారు దేశం కోసం పని చేస్తున్నారని తెలిపారు. మీ నమ్మకమే మార్గం సుగమం చేస్తుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, అందుకు తమ ట్రస్ట్ పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రారంభమైన ఈ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీల్లో దాదాపు 40 పాఠశాలలు, కళాశాలలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రతీ సంక్షోభం ఓ అవకాశం - టీమ్ స్పిరిట్‌తో తుపానును ఎదుర్కొన్నాం

మొదటి పేజి తరువాయి




దానికి ఫలితంగానే మొంథా తుపాన్ నష్టాన్ని తగ్గించగలిగామని ముఖ్యమంత్రి అన్నారు. "తుపానుపై సమాచారాన్ని ముందుగానే ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించాం. పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న వ్యక్తిని డ్రోన్ ద్వారా గుర్తించి కాపాడాం. ప్రార్థనా మందిరం చుట్టూ వరద నీరు వస్తే 15 మందిని కాపాడాం. వరద నీటిని తొలగించే పనులు వేగంగా జరిగాయి. సాంకేతికతతో పాటు అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సహకరించారు." - చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాయలసీమకు కరవు, కోస్తాంధ్రకు తుపాన్లు : రాష్ట్రానికి రెండు సమస్యలు ఉన్నాయన్న సీఎం, ఒకటి రాయలసీమకు కరవు, రెండోది కోస్తాంధ్రకు తుపాన్లని వివరించారు. సమర్థ నీటి నిర్వహణతో, ప్రాజెక్టుల నిర్మాణంతో రాయలసీమలో కరవు అనేది లేకుండా చేశామన్నారు. మొంథా తుపాన్ ఎదుర్కొనేందుకు ప్రతిభ కనబరిచే అధికారులతో ఒక టీమ్‌ను సిద్ధం చేస్తే, వారంతా అద్భుతంగా పని చేశారని కొనియాడారు. వారికి టెక్నాలజీ సపోర్ట్ ఇచ్చామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ ద్వారా తుఫానును సమర్ధవంతంగా ఎదుర్కొన్నామన్నారు. మోనిటరింగ్, అలెర్ట్ మెకానిజం, రెస్క్యూ మెకానిజం, రిహాబిలిటేషన్, నార్మల్సీ ఇలా 5 పాయింట్ ఫార్ములా అనుసరించి నష్టాన్ని తగ్గించామని వెల్లడించారు. పరిస్థితిని సమీక్షించి రియల్ టైమ్‌లో హెచ్చరికలు : అవేర్ 2.0 వ్యవస్థతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి రియల్ టైమ్‌లోనే హెచ్చరికలు పంపించామన్నారు. వర్ష ప్రభావం, గాలులు తీవ్రత ఇలా అన్నింటినీ టెక్నాలజీతో పర్యవేక్షించి ముందస్తు జాగ్రత్తలు, హెచ్చరికలు చేశామని వివరించారు. అతి పెద్ద తుపాన్?ను నుంచి వీలైనంత వరకు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూశామని ముఖ్యమంత్రి అన్నారు. అంతా కలిసి పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో చేసి చూపించామని సీఎం అన్నారు. బాగా పనిచేసిన వారిని గుర్తించి అందరికీ స్ఫూర్తిని చాటాలనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు కూడా ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని కోరారు.

# అప్పుడు అవమానం, ఇప్పుడు గౌరవం..

మొదటి పేజి తరువాయి



ఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రజలను ఉద్దేశించి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 2005 నుంచి తాను రాష్ట్ర ప్రజలకు నిజాయతీగా, కష్టపడి సేవ చేశానని పేర్కొంటూ, రాబోయే ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మూడు నిమిషాల నిడివి గల ఈ వీడియోలో నితీశ్ కుమార్ మాట్లాడుతూ.. "బీహార్‌లోని నా ప్రియమైన సోదరసోదరీమణులారా, 2005 నుంచి నాకు సేవ చేసే అవకాశం ఇచ్చారు. నేను మీకు చెప్పాలనుకుంటున్నది ఏంటంటే.. మేము అధికారంలోకి వచ్చినప్పుడు బీహార్ పరిస్థితి దారుణంగా ఉండేది. ఆ రోజుల్లో 'బీహారీ' అని చెప్పుకోవడం ఒక అవమానంగా భావించేవారు. అప్పటి నుంచి రేయింబవళ్లు నిజాయతీగా, కష్టపడి మీకు సేవ చేశాం" అని తెలిపారు. తమ పాలనలో విద్య, ఆరోగ్యం, రోడ్లు, విద్యుత్, తాగునీరు, వ్యవసాయం, యువతకు అవకాశాలు వంటి అన్ని రంగాలను మెరుగుపరిచామని వివరించారు. "గత ప్రభుత్వాలు మహిళల కోసం ఏ పనీ చేయలేదు. మేము మహిళలను ఎవరిపైనా ఆధారపడకుండా బతికేలా బలోపేతం చేశాం. ఇప్పుడు వారు తమ కుటుంబాలను, పిల్లలను చూసుకోగలరు. మేము సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశాం" అని అన్నారు. "హిందువులు, ముస్లింలు, అగ్రవర్ణాలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, మహాదళితులు అనే తేడా లేకుండా అందరి కోసం పనిచేశాను. నా కుటుంబం కోసం నేను ఏమీ చేయలేదు" అని నితీశ్ కుమార్ స్పష్టం చేశారు. "ఇప్పుడు బీహారీ అని చెప్పుకోవడం అవమానం కాదు, అది గౌరవానికి ప్రతీకగా మారింది" అని ఆయన వ్యాఖ్యానించారు. "మాకు మరో అవకాశం ఇవ్వండి. ఈసారి బీహార్‌ను దేశంలోని అగ్ర రాష్ట్రాల జాబితాలో చేర్చేంతగా అభివృద్ధి చేస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కాగా, బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# తాత్కాలిక సంధి' కాలం!

ఎట్టకేలకు అమెరికా%-%చైనాల మధ్య తాత్కాలిక సంధి కుదిరింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లు దక్షిణ కొరియాలోని బూసాన్‌లో గురు వారం చర్చించాక ఇరు దేశాల మధ్యా తాత్కాలిక సంధి కుదిరింది. వాణిజ్య కీచులాటలకు రెండు దేశాలూ ఏడాది పాటు విరామం ప్రకటించాయి. చైనా దిగుమతులపై విధించిన సుంకాల్లో 10 శాతం తగ్గించాలని అమెరికా నిర్ణయించింది. అలాగే అపురూప ఖనిజాల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని ఎత్తేయాలని చైనా నిర్ణయం తీసుకుంది. దాంతోపాటు అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను పునరుద్ధరించటానికి అంగీకరించింది. రెండు దేశాల దోబూచులాట ట్రంప్ ఆగమనంతో మాత్రమే మొదలుకాలేదు. ఆ రెండింటి మధ్యా అంతకుముందే ఉన్న వాణిజ్య ఆధిపత్య పోటీ జో బైడెన్ హయాంలో తీవ్రతరమైంది. దాన్ని ట్రంప్ మరింత ఎగదోశారు. మొన్న ఏప్రిల్‌లో చైనాపై 145 శాతం సుంకాలు విధించారు. ఈ బ్లాక్‌మెయిల్‌కు తలొగ్గబోమనీ, తుదివరకూ పోరాడతామనీ చైనా జవాబిచ్చింది. ఈ పోటీ ఎలాంటి మలుపులు తిరుగుతుందో తెలియక ప్రపంచ దేశాలన్నీ సతమతమయ్యాయి. కానీ తాజా చర్చల వల్ల తాత్కాలికంగానైనా అవి సద్దు మణగటం మంచి పరిణామం. ఈ చర్చలు మరిన్ని చర్చలకు దారితీసి వాణిజ్య సంధికి దారితీయొచ్చన్న ఆశాభావం కూడా అందరిలో వ్యక్తమవుతోంది. ఇద్దరు దేశాధినేతలు కలుసుకున్నప్పుడు చిరునవ్వులు రువ్వుకోవడం, ఎక్కువసేపు కరచాలనాలతో ఫొటోలకు పోజులివ్వటం రివాజే. ట్రంప్, జిన్‌పింగ్‌లిద్దర్నీ అంచనా వేయటం అంత సులభం కూడా కాదు. అందులోనూ ట్రంప్ 24 గంటలు తిరగకుండా మాట మార్చటంలో సిద్ధహస్తుడు. అందువల్ల బూసాన్ సమావేశంపై పెద్దగా ఆశలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. పైగా చర్చల అనంతరం ట్రంప్ ప్రకటించినంతస్పష్టంగా చైనా వైపు నుంచి వివరణ లేదు. 'కీలక ఆర్థిక, వాణిజ్య అంశాలపై అధినేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఇరు దేశాల మధ్య దృఢమైన పునాది కోసం ట్రంప్‌తో కలిసి పనిచేయటానికి షి సంసిద్ధత చూపారు' అని చైనా ప్రకటన చెబుతోంది. అపురూప ఖనిజాల సంగతేమీ అందులో లేదు. కాకపోతే చైనా వాణిజ్య శాఖ ప్రకటన 'అక్టోబర్ 9 నాటి ఎగుమతుల నియంత్రణలను' తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు తెలి పింది. అందులో అపురూప ఖనిజాలు కూడా ఉన్నాయి. కార్లు, సెమీ కండక్టర్లే కాక సైనిక ప్రయోజనాలకు వినియోగిస్తున్నట్టు తేలినందువల్లే నియంత్రణ విధించామని చైనా లోగడ తెలిపింది. ట్రంప్ తగ్గించామంటున్న సుంకాల విషయంలోనూ తకరారు ఉంది. మాదక ద్రవ్యాల తయారీకి తోడ్పడే ఫెంటానిల్ రసాయనాన్ని చైనా ఎగుమతి చేస్తోందని ఆరోపిస్తూ చైనా సరుకులపై ట్రంప్ 20 శాతం సుంకాలు విధించారు. ఇప్పుడు 10 శాతం తగ్గించటమంటే దాన్ని పూర్తిగా ఉపసంహరించుకోలేదని అర్థం. తాము కూడా సుంకాలు సవరిస్తామని చైనా అంటున్నది. తమ ఎన్‌విడియా కంపెనీ చిప్‌లను చైనా కొనుగోలు చేయొచ్చని ట్రంప్ అన్నప్పటికీ బ్లాక్‌వెల్ చిప్‌ల విషయం చర్చకు రాలేదంటున్నారు. అంటే ఈ సంధిలోనూ అపరిష్కృత సమస్యలు దాగున్నాయి.రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలూ అగ్రభాగాన ఉన్నాయన్న మాటేగానీ మాంద్యంతో యాతన పడుతున్నాయి. ట్రంప్ సుంకాల యుద్ధంతో సోయాబీన్స్‌ను బ్రెజిల్ నుంచి చైనా కొనుగోలు చేయటం మొదలెట్టింది. దాంతో అమెరికా రైతులు దివాలా స్థితికి చేరారు. అది ట్రంప్‌ను ఊపిరాడకుండా చేస్తోంది. అందుకే జిన్‌పింగ్‌తో చర్చల్లో తైవాన్ సమస్య జోలికి పోలేదు. అటు చైనా 2021 నాటి స్థిరాస్తి మార్కెట్ సంక్షోభం నుంచి బయటపడలేదు.

## ఇంతమంది భక్తులు వస్తారని ఊహించలేదు'
# తొక్కిసలాటపై స్పందించిన ఆలయ నిర్వాహకుడు

మొదటి పేజి తరువాయి

12 ఎకరాల సొంత భూమిలో ఆలయ నిర్మాణం : అయితే నాలుగేళ్ల క్రితం హరిముకుంద్ పండా అనే వ్యక్తి 12 ఎకరాల సొంత భూమిలో ఆలయాన్ని నిర్మించారు. సుమారు రూ.20 కోట్లతో ఆలయాన్ని నిర్మించారు. గతేడాది మేలో ఈ దేవస్థానంలో దర్శనాలు ప్రారంభం అయ్యాయి. ప్రతి శనివారం దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఆలయానికి హరిముకుంద్ పండా ధర్మకర్తగా ఉన్నారు. ప్రతి శనివారం భక్తులు భారీగా వస్తున్నా ఈ రోజు పెద్ద ఎత్తున భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేయలేదని తెలుస్తోంది.

### తొక్కిసలాట ఘటనపై స్పందించిన ఎస్పీ మహేశ్వర్ రెడ్డి

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో తీవ్ర విషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. నేడు ఏకాదశి రోజున వెంకటేశ్వర స్వామి ఆలయంలో దర్శనానికి వెళ్లిన భక్తుల్లో తొమ్మిది మంది మృతి చెందారు. భారీగా భక్తులు రావడంతో తొక్కిసలాట జరిగి ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో 8 మంది మహిళలు, ఒక బాలుడు ఉన్నారు. మరికొంతమంది భక్తులు స్పృహతప్పి పడిపోయారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వారిని రిమ్స్‌కు తరలించారు. మిగిలిన స్పృహతప్పి పడిపోయిన వారిని పలాస ఆస్పత్రికి తరలించారు. కొనసాగుతున్న సహాయచర్యలు : విజయ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఏకాదశి సందర్భంగా ఆలయానికి భారీగా భక్తులు వచ్చారు. సరైన నియంత్రణ, క్యూ లైన్ల నిర్వహణ లేకపోవడంతో భారీగా తరలివచ్చిన భక్తులు ఆలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. లోపలికి వెళ్లే దారి నుంచి కాకుండా బయటికి వచ్చేందుకు ఉన్న దారిలో భక్తులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది భక్తులు చనిపోయారు. ఈ క్రమంలో ఇనుప రెయిలింగ్?ను పట్టుకుని వెళ్లే ప్రయత్నం చేశారు. అయితే రెయిలింగ్ ఊడిపడటంతో భక్తులు కిందికి పడిపోయినట్లు తెలుస్తోంది. అలా తొక్కిసలాట జరిగి ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని ప్రగాఢ సానుభూతి తెలిపారు.



క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు 50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. తొక్కిసలాట ఘటనపై హోంమంత్రి అనిత జిల్లా ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. ఆ ఆలయంతో దేవాదాయశాఖకు సంబంధం లేదు : కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంతో దేవాదాయశాఖకు సంబంధం లేదని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఇది పూర్తిగా ప్రైవేటు వ్యక్తులకు చెందినదని, సొంత నిధులతో ఓ వ్యక్తి ఆలయం నిర్మించారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. భద్రత కావాలని తమను కోరలేదు : కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బయటకు వచ్చే మార్గంలో ఉన్న రెయిలింగ్ ఊడిపోవడంతోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. బయటికి వెళ్లే మార్గం నుంచి కొందరు భక్తులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడే ఉన్న రెయిలింగ్‌ను పట్టుకున్నారని, అది ఊడిపోవడంతోనే ఘటన జరిగిందని వెల్లడించారు. భద్రత కావాలని ఆలయ నిర్వాహకులు తమను కోరలేదని ఎస్పీ మహేశ్వర్?రెడ్డి స్పష్టం చేశారు.

# కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారు

హైదరాబాద్, నవంబర్ 1: అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ఫైర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ఫైర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.



# సంపాదకీయం

## మురికితనం కరుకుతనం పాలైన మేధ

తొలి ప్రేమ నవ యవ్వన కాలాన్ని దాటదు. తరుణప్రాయంలో అంకురించిన మేధా ఆసక్తులు తాత్కాలికమైనవి కాక జీవితపర్యంతం వర్ధిల్లడం కద్దు. అటవీ సామాజికుల చరిత్రకారునిగా నేను నా విద్వత్ వృత్తి జీవితానికి శ్రీకారం చుట్టాను. బ్రిటిష్ వలసపాలనలో మొరటుగా ధ్వంసమైన జీవితాలు వారివి. క్రమంగా నా ఆసక్తులు, పరిశోధనలు, రచనా వ్యాసంగాలు విభిన్న అంశాల వైపుగా వికసించాయి. అయినప్పటికీ నేను తొట్టతొలుత సాగుచేసిన మేధా క్షేత్రంతో నా అనుబంధాన్ని కొనసాగిస్తూ వస్తూన్నాను. నిజానికి గత వారం రోజులూ ఒక యువ పరిశోధకుడి డాక్టొరల్ థీసిస్ చదువుతూ గడిపాను. ఇప్పుడు జార?ండ్ రాష్ట్రంగా విలసిల్లుతున్న ప్రాంతాల సామాజిక, పర్యావరణ చరిత్రను శోధించిన సిద్ధాంత వ్యాసమది. అది నన్ను బాగా ప్రభావితం చేసింది. ఎంతగా అంటే ఈ కాలమ్‌లో దాని గురించి రాసి తీరాలనే బలీయమైన ప్రేరణను నాలో పాదుకొల్పింది. బ్రిటిష్ పాలనలో సింగ్‌భూమ్ ప్రాంతంలోని ఆదివాసీ సమాజంలో సంభవించిన పరివర్తనల పూర్వాపరాలను ఆ థీసిస్ విశ్లేషించింది. ఈస్టిండియా కంపెనీ క్రమంగా ఆ ప్రాంతంపై సైనిక, పాలనాపరమైన నియంత్రణను సాధించిన వైనాన్ని తొలుత వివరించింది. ఆ తరువాత ఆ ప్రాంత ప్రాకృతిక ఆవరణాన్ని, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను వలసపాలన ఎలా పునర్వ్యవస్థీకరించిందో పేర్కొంది. వలసపాలకుల అటవీ విధానం వ్యాపార ప్రయోజనాలకు ఇచ్చిన ఎనలేని ప్రాధాన్యం, కొత్త పాలకులతో సంప్రతింపుల బాధ్యతలు నిర్వర్తించే గ్రామ పెద్ద హొదాలో చోటు చేసుకున్న మార్పులు, తమ జీవితాలలో వలసపాలన తెస్తున్న మార్పులపట్ల ఆదివాసుల ప్రతిస్పందనలు మొదలైన అంశాలను ఆ థీసిస్ విపులంగా స్పృశించింది. పర్యావరణం, సమాజం, రాజకీయాలపై దృష్టిని కేంద్రీకరిస్తూ మేధా చరిత్రపై కూడా తగు శ్రద్ధ చూపిన అధ్యయనమది. సింగ్‌భూమ్ గిరిజనులపై యూరోపియన్ అధికారుల, భారతీయ మావన శాస్త్రవేత్తల మేధా కృషిని నిశితంగా విశ్లేషించింది. ఈ యువ చరిత్రకారుని పరిశోధనా కృషిలో ఆరు విశిష్ట వైదుష్య లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొదటిది%-% జార?ండ్, విశాల భారత ప్రాంతాల ఆదివాసుల జీవనరీతులపై గతించిన కాలంలో విఖ్యాతులు, విస్మృతులు వెలయించిన రచనలపై సమగ్ర సాధికారతబీ రెండోది%-% విస్తృత శ్రేణి ప్రాథమిక ఆధారాలను కనుగొని, ఉపయోగించుకున్న సమర్థత. జాతీయ, రాష్ట్ర, జిల్లా ఆర్కైవ్‌లలో లభించే సమాచారాన్ని ఈ పరిశోధకుడు కూలంకషంగా అధ్యయనం చేసిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. అలాగే శతాధిక సంవత్సరాల క్రితం ప్రచురితమైన పుస్తకాలు, వ్యాసాలను కూడా విస్తృతంగా సంప్రతించాడుబీ మూడోది%-% పరిశోధిస్తున్న ప్రాంతంలో క్షేత్ర కృషి ద్వారా అనుబంధ జ్ఞానాన్ని సముపార్జించేందుకు సుముఖత. 'ఒక చరిత్రకారుడికి మందమైన నోట్‌బుక్‌తో పాటు మందమైన బూట్లు కూడా అవసరం' అన్న ఫ్రెంచ్ చరిత్రకారుడు మార్క్ బ్లాచ్ (1866%-%1944) సూక్తిని ఈ యువ విద్వజ్ఞుడు మనసా, కర్మణా పాటించాడు (గతాన్ని సమగ్రంగా, విశ్వసనీయంగా అర్థం చేసుకోవడానికి ప్రపంచంలో కఠినమైన, ఆచరణాత్మక పనిబీ శ్రద్ధాయుతమైన, కఠిన మేధో ప్రయత్నం రెండూ అవసరమని మార్క్ బ్లాచ్ ప్రవచించారు)బీ నాల్గవది%-% తన వాదనలకు మద్దతుగా ప్రాథమిక ఆధారాల నుంచి స్ఫుటమైన, భావస్ఫోరకమైన ఉటంకింపులపై పరిపూర్ణ శ్రద్ధ పెట్టాడుబీ ఐదవది%-% తన విశ్లేషణాత్మక అధ్యయనాలను స్పష్టమైన, సూటియైన, ఆకర్షణీయమైన వచనంలో రాశాడు. ఎక్కడా ప్రత్యేక పరిభాషను ఎక్కువగా ఉపయోగించలేదుబీ ఆరవది%-% బహుళ దృక్కోణాలను అంగీకరించే వివరణాత్మక విశ్లేషణ. వాదనల సూక్ష్మ విస్తరణ ప్రశస్తంగా ఉన్నది. వలసపాలనాయుగ అధికారులు, వర్తమాన ఆదివాసీహక్కుల కార్యకర్తలలో సాధారణంగా ద్యోతకమవుతుండే గతానుగతిక భావాలను ఈ యువ పరిశోధకుడు పునరుక్తం చేయలేదు. నాటి వలస పాలకులకు వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన ఆదివాసీ తిరుగుబాట్లు, ప్రస్తుత కాలపు ఆందోళనలు, ఉద్యమాల మధ్య ఉన్న ఘటనాత్మక సామ్యాలు, సూత్రబద్ధమైన సంబంధాలపై ఆలోచనాత్మక విమర్శలు చేశాడు. తమ ప్రశాంత, సంప్రదాయబద్ధమైన జీవితాలలో ఆధునిక రాజ్య వ్యవస్థలు పురికొల్పిన అల్లకల్లోలానికి వ్యతిరేకంగా నాడు, నేడు ఆదివాసుల తిరుగుబాట్లను సుసంబంధంగా విశ్లేషించాడు. ఆసేతుహిమాచలం 500కు పైగా ఉన్న ఆదివాసీ సమూహాల జీవన రీతులలో విస్తారమైన వైవిధ్యాన్ని విస్మరించి సమస్త వనవాసీలను ఒక సజాతీయ సమాజంగా చిత్రించేందుకు గత కాలంలోనూ వర్తమానంలోనూ ప్రయత్నించిన రచనలలోని లోపాలను ఈ యువ మేధావి నిశితంగా విమర్శించాడు. తమ జీవనావరణాలలోకి రాజ్యవ్యవస్థల చొరబాట్లను ఆదివాసీలు ప్రతిఘటించిన తీరుతెన్నులను, కొంతమంది ఆదివాసీ పెద్దలు సొంత తెగ ప్రజలపై తమ ఆధిపత్యాన్ని పెంపొందించుకునేందుకు రాజ్యాధికారులతో కుమ్మక్కయిన వైనాలను ఈ చరిత్రకారుని సొంత పరిశోధన వివరించింది. గుణ విశేషాలు విస్తృతంగా ఉన్న ఈ థీసిస్‌లో లోపాలు, లొసుగులు లేకపోలేదు. తన అధ్యయనాలతో ప్రత్యక్ష సంబంధమున్న కొన్ని కీలక గౌణ ఆధారాలను సంప్రతించడాన్ని ఈ పరిశోధకుడు ఉపేక్షించాడు. భారతీయ మానవశాస్త్ర చరిత్రపై టీఎన్ మదన్ రచనలను ఉపయోగించుకోలేదు. జానపద గాథలు, మౌఖిక చరిత్రను మరింతగా ఉపయోగించుకుని ఉంటే పరిశోధన ఇంకా ప్రశస్తంగా ఉండేదని నేను భావిస్తున్నాను. ప్రాథమిక ఆధారాల నుంచి చేసిన ఉటంకింపులు కొన్ని సుదీర్ఘంగా ఉండి అసలు కథనాన్ని అనవసర ప్రాధాన్యాలకు మళ్లించాయి. అయినప్పటికీ నేను చదివిన భారతీయుల డాక్టొరల్ థీసిస్‌లలో ఇది చాలా ప్రతిభావంతమైనది. పరిపూర్ణమైన పరిశోధన, సందేహం లేదు.

# శాశ్వత ప్రణాళిక తోనే.. తుపానుకు అడ్డుకట్ట!

తాజా తుపానుకు థాయ్‌లాండ్ దేశం 'మొంథా' అనే పేరును నిర్ణయించింది. మొంథా అంటే సుందరమైన లేదా సువాసనలు వెదజల్లే పువ్వు అని అర్థం. అయితే పరిమళాలు వెదజల్లాల్సిన సుమం కుసుమమై జల ప్రళయాన్ని సృష్టించింది. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా ఇప్పుడిప్పుడే కుదుట పడుతున్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. మొంథా తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్‌ను అతలా కుతలం చేసింది. మరోసారి ప్రకృతి తన ఉన్మాదాన్ని ప్రదర్శించింది. బుధవారం తెల్లవారుజామున తీరాన్ని దాటిన ఈ తుపాను పెను విధ్వంసం సృష్టించింది. గంటకు 100 కిలో మీటర్ల వేగంతో వీచిన గాలులు, కుండపోత వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. తీరప్రాంత ప్రజలు అల్లాడిపోయారు. రోడ్లు, చెరువులు, పంట పొలాలు.. అన్నీ నీటమునిగి పోయాయి. కేవలం కోస్తా జిల్లాల్లోనే భారీ నష్టం సంభవించింది.

### ఇవి కంచెలు ధ్వంసం అవుతున్న కాలం..

### సేద్య రంగానికి తీరని దెబ్బ!

ఈ తుపాను వల్ల రాష్ట్రంలోని వ్యవసాయ రంగానికి తీవ్ర దెబ్బ తగిలింది. విస్తారమైన వ్యవసాయ భూములపై పడి ఉన్న పంటలను నాశనం చేసింది. వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదికల ప్రకారం, 15 జిల్లాల్లో 1,12,914 హెక్టార్లలో విస్తరించి ఉన్న పంటలు దెబ్బతిన్నాయి. ఈ తుపాను ధాటికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అత్యంత ప్రభావితమైంది, భారీ వర్షాలు, గాలుల కారణంగా 24,782 హెక్టార్ల పంటలు మునిగిపోయాయి. పంట నష్టాన్ని అంచనా వేయడానికి వ్యవసాయ పొలాల్లో నిలిచిన నీటిని తొలగించే చర్యలను అధికారులు ఇప్పటికే ప్రారంభించారు. బాధిత రైతుల ధృవీకరణ పూర్తయిన తర్వాత రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి కింద పరిహార చర్యలను ప్రారంభించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

### మన సినిమా పితామహులు..

### ఆర్థిక వ్యవస్థకు మరో దెబ్బ..

ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ తుపాను వల్ల మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పంట ఉత్పత్తి తగ్గిపోవడంతో మార్కెట్లలో సరఫరా అంతరాయం తలెత్తే అవకాశం ఉందని నిపుణులు



హెచ్చరిస్తున్నారు. 'మొంథా ప్రభావం కనీసం రెండు నెలలు కొనసాగుతుందని, ఖచ్చితమైన నష్టం ఇంకా అంచనా వేయనప్పటికీ, ఆంధ్రప్రదేశ్ అధికారులు 43,000 హెక్టార్లకు పైగా నష్టం వాటిల్లిందని, దాదాపు 83,000 మంది రైతులు ప్రభావితమయ్యారని అంచనా వేశారు మొంథా తుపాను కారణంగా విద్యుత్తు శాఖకు ప్రాథమిక అంచనా మేరకు రూ.18 కోట్ల మేర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో రోడ్లు దెబ్బతినడం వల్ల రోడ్డు రవాణా కూడా దెబ్బతింది. తుపాను ధాటికి దాదాపు 1,632 కి.మీ. రోడ్లు దెబ్బతిన్నాయి.

### అలుపెరుగని జెమీమా రోడ్రిగ్స్.. హీరోచిత

### పోరాటంతో వీరోచిత విజయం

### శాశ్వత పునరావాస కేంద్రాలు..

ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు త్వరిత గతిన చేపట్టాలి. సబ్సిడీపై విత్తనాలు రసాయన క్రిమిసంహారక మందులు రైతులకు ఆందించాలి. పంటపొలాల్లో ధ్వంసమైన పంటలను సామూహికంగా యంత్రాలతో తొలగించాలి. శాశ్వత ప్రాతి పదికపై తుపాన్ పునరావాస కేంద్రాలు ఏర్పాటు, అలాగే కాల్వల్లో పూడిక కాల్వ చెరువు గట్టుల పటిష్టత కొరకు గ్రామ రైతు సంఘాల సాయంతో చర్యలు చేపట్టాలి.

### ఇందిర అంటే ఎమర్జెన్సీ మాత్రమేనా?

### అప్పుడే అసలైన సార్ధకత!

ముఖ్యంగా చెరువుల ఆక్రమణ అరికట్టాలి. కాజ్‌వేలు వంతెనలు పటిష్ట పరచాలి. అవసరమైన చోట కొత్తవాటిని నిర్మించాలి. వ్యవసాయ మార్కెట్ యార్డులలో శాశ్వత భవనాలు షెడ్ నిర్మాణాలు చేపట్టాలి. త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టి కేంద్రం నుంచి నిధులు రాబట్టి అన్నదాతకు సహాయం చేయాలి. రాజకీయ లబ్దికి, ప్రచారానికి తావు ఇవ్వకుండా ప్రభుత్వం వ్యవహరించాలి. తాత్కాలిక ఉప శమనం కంటే శాశ్వత విధివిధానాలవల్ల ప్రకృతి వైపరీత్యాలనుంచి పంటలనూ, ప్రజలను కాపాడిన నాడే సార్థకత.

# ఇవి కంచెలు ధ్వంసం అవుతున్న కాలం..

ఆట ప్రాచీన కాలం నుంచే ఉన్నది. అందులో దోపిడీ, అణచివేత అనాదిగా సాగుతున్నాయి. ఒక మారుమూల పల్లెలో నుండి బయలు దేరిన దర్శకుడు సెల్వరాజ్. తాను చూసిన ఒక గ్రామీణ ఆటగాడు మనతి గణేశ్ బతుకు పోరాటాన్ని దృశ్యమానం చేశాడు. ఆయన తీసిన బైసన్ తెలుగు ,తమిళ భాషల్లో విజయవంతంగా నడుస్తోంది.

### మన సినిమా పితామహులు..

ఇరవయ్యో శతాబ్దపు ప్రథమార్థంలో తమిళనాడు, మహారాష్ట్ర కేంద్రంగా మొదలైన స్వాభిమాన ఉద్యమాలు, ఆర్య, ద్రావిడ సంవాదంలో ఆధిపత్య పురాణ ప్రతీకలు పురాణ పురుషులను పునఃసమీక్షతో పాటు, పురాణ పరంపరలో విజేతలు పరాజితులు ఆధిపత్య కుట్ర అని, ఆ కుట్రను ఎండగట్టే క్రమంలో అపారమైన సాహిత్యం వచ్చింది.

### శాశ్వత ప్రణాళిక తోనే.. తుపానుకు అడ్డుకట్ట!

### సృజనతో కుల వ్యవస్థకు ఎదురీది..

ప్రతీకలు పరాజితులు కనుక, పరాజితుల కోణం నుండి ఆధిపత్య సంవాదాన్ని వినిర్మాణం చేసే పని మొదట నాటకాలు మొదలు పెట్టాయి. సామాజిక శాస్త్రాలలో ఈ షిఫ్ట్ ఎన్నో నూతన ఆవిష్కరణలకు, చర్చలకు దారి చూపింది. పురాణ పాత్రలను వినిర్మాణం చేసే ఈ పనిని 'ప్రళయన్' అనే రచయిత దళిత ఉపకథ పేరుతో తిరగ రాశాడు. ఆ నాటకాలు తమిళనాడులో ఎంతో ప్రాచుర్యం పొందాయి. ఈ కృషి వెనక ద్రావిడ నాట ప్రజ్వరిల్లిన స్వాభిమాన పోరాట స్ఫూర్తి ఉంది. అది పెరియార్ నడ యాడిన నేల. ప్రళయన్, మనతి గణేష్, మారి సెల్వరాజ్ వారు తమ రంగంలో తమ సృజనతో వర్తమాన కుల వ్యవస్థకు ఎదురీది నూతన దారులేసిన ధీరులు.

### అలుపెరుగని జెమీమా రోడ్రిగ్స్.. హీరోచిత

### పోరాటంతో వీరోచిత విజయం

### జన్మభూమి చుట్టూ భావోద్వేగాల సమాహారం..

మారి సెల్వరాజ్ తమిళనాడు రాష్ట్రంలో తిరునల్వేలి జిల్లా పులియాంకులం పరిసర గ్రామంలో పుట్టి పెరిగాడు. తన ఊరి చుట్టూ విస్తారమైన టీ ఎస్టేట్స్, అరటి తోటలతో నిండినా... ఆ సమీప గ్రామాల కూలీలు వెట్టిచాకిరీ చేస్తారు. ఆ వెట్టిలో మారి సెల్వరాజ్ కుటుంబం కూడా ఉన్నది. ఆయన కవిత్వం రాసినా, కథ, నవల రాసినా.. ఆఖరికి ఆత్మకథ మర్చిపోవాలనే అనుకుంటున్నా, రాసినా, తాను పుట్టి పెరిగిన తిరునల్వేలి చుట్టూ అల్లుకున్న భావోద్వేగాల సమాహారం. తన పరిసర గ్రామాల్లో విస్తరించిన కాఫీ తోటలు, అరటి తోటలలో తన పూర్వీకుల మొదలు తన దాకా పని చేసిన క్రమంలో యాజమాన్యపు కర్కశ పెత్తందారీతనం కింద నలిగిన ఎన్నో పసివాడని






జ్ఞాపకాలు ఉన్నాయి. కనుకనే, ప్రతి సినిమాలో అతను అనుభవించిన 'కుల దాష్టీకం'ని అంత బలంగా దృశ్యమానం చేశారు. సెల్వరాజ్‌కి ఐదో సినిమా. విక్రమ్ కొడుకు ధృవ్ హీరో. బైసన్ ఆయన సినీ జీవితంలో మరో మైలురాయి. బైసన్ అంటే ఎనుబోతు.

### ఇందిర అంటే ఎమర్జెన్సీ మాత్రమేనా?

### రచ్చబండ క్షాత్ర పరీక్షలో తలమునకలై..

తొంబయ్యవ దశకంలో తమిళనాట జరిగిన కథే బైసన్ సినిమాకి స్ఫూర్తి. ఇది ఒక కబడ్డీ ఆటగాడి విజయ గాథ. అతని పేరు మనతి గణేశన్, ఇండియన్ కబడ్డీ ఆటలో చెరగని ముద్ర అతనిది, క్రీడారంగంలో అత్యున్నత అర్జున అవార్డీ. డెబ్బై యనభయ్యో దశకంలో ఊరంతా రచ్చబండ దగ్గరే ఉండేది. వెనుకటి సుతులు యాది జేసుకుని ఆటలు, పాటల యక్షగానాలతో మార్మోగే కాలాన, జట్లు జట్లుగా గ్రామాలలో ఆటలు ఉండేవి. అవి నిజానికి ఆదర్శమైన రోజులు. ప్రతి రచ్చబండ క్షాత్ర పరీక్షలో తల మునకలై ఉం డేవి. అంతేకాదు పగలు, కక్షలు, కుట్రలూ ఉండేవి. కుల అణచివేత, పెత్తందారీతనపు ఆగడాలు ఉండేవి. అందుకే హీరో ఇలా అంటాడు, గ్రామ గ్రామాన ఎక్కడ చూసినా కంచెలే, పొలం చుట్టూ, పారే పంట కాలువ చుట్టూ, మనిషికీ మనిషికీ మధ్య కులం పేరు మీద కట్టబడ్డ అప్రకటిత కంచెలను రాజేసిన కులాల అంతరాలను ధ్వంసం చేసుకుని, ఆ కంచెలు దాటడమే ఒక పోరాటంగా వ్యవస్థీకృతమైన కుల వ్యవస్థలో ఒక దళిత ఆటగాడు, పగలు-ద్వేషాలతో కొట్టుకుని చచ్చే ఆ గ్రామం నుంచి దేశానికి ప్రాతినిధ్యం వహించే క్రమంలో, ఆ మధ్యయుగ కుల రొచ్చులోంచి బయటపడి ప్రపంచ కబడ్డీ ఆటగాడిగా తనను తాను ధ్వంసం చేసుకుంటూ నిలబడ్డ ఒక తిరునల్వేలి ఆటగాడి కథ ఇది. అత్యంత నేర్పుతో తీసిన సినిమా ఇది.

### కుల అభిజాత్యం కింద నలిగి...

గ్రామాల మధ్య ఇంకా మాట్లాడితే ఊరుకీ, వాడకీ మధ్య పెరిగిన అభిజాత్యాల నేపథ్యం ఈ సినిమాలో పాండ్య రాజు, కందసామి అనే ఇద్దరు కుల నాయకుల మధ్య చెలరేగిన ఆధిపత్య పోరు బ్యాక్ డ్రాప్‌లో నడుస్తుంది. తన ఊరిలో రెండు వైరి వర్గాల మధ్య నలిగి హతులైన తన సహచరుల తలపులతో, జపాన్ దాకా వెళ్లి అక్కడ కూడా అవమానాలు పడి, దేశాన్ని ప్రపంచ పటంలో నిలబెడతాడు. వర్తమాన కాలంలో వ్యవస్థీకృతమైన కుల దోపిడీలో మనతి గణేష్ లాంటి వాళ్లు విజేతలుగా నిలబడడానికి బతుకు పోరాటమే చేశారు.

అసలు ఎవరీ మారి సెల్వరాజ్..

ఒక పల్లెటూరి పిల్లవాడుగా నగరానికి వచ్చి, ఆఫీసు అసిస్టెంట్‌గా పనిచేసి, కవిగా, రచయితగా, పాటల రచయితగా, నిర్మాతగా వెండి తెరమీద బలమైన గొంతుగా మిగిలాడు. అతను వెండితెర వాకిలిలో ఊరికీ, వాడకీ మధ్య కనిపించని గోడలను ధ్వంసం చేస్తున్నాడు. వాడ పలకల మీద చిర్రా చిటికెన పుల్లతో ఆశయాల ఆనవాళ్లకు జీవం పోస్తున్న కథలను రాయ సాగాడు. కీకారణ్యం లాంటి చరిత్ర పుస్తకాల్లో అస్పృశ్య గాథల దారులు పోస్తున్న ఈ కాలపు వెండితెర కరికాలుడు. జీవితాలకి, ఆశయాలకి నమ్మకాల మధ్య కాలం మిగిల్చిన గాయాల మీద నడిచిన ఒక ధీరుడి కథ ఇది.

# 'మహా' కూటమి నిలిచి, గెలిచేనా?

దేశంలో రెండో అతిపెద్ద రాష్ట్రం బీహార్ అసెంబ్లీ 18వ ఎన్నికల ప్రచారం రెండు ప్రధాన కూటముల మధ్య నువ్వానేనా అన్నట్టు సాగుతున్నది. ఇప్పటికీ 17 సంవత్సరాలకు పైగా పాలక ఎన్డీయే (జేడీయూ, బీజేపీ కూటమి) ముఖ్యమంత్రిగా ఉన్న జేడీయూ నేత నితీశ్ కుమార్ నవంబర్ 6, 11వ తేదీలలో పోలింగ్ జరిగే శాసనసభ ఎన్నికల్లో గెలిచి పదోసారి సీఎం గద్దెనెక్కాలని ఆశపడుతున్నారు. మరోపక్క ఆర్జేడీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇతర పార్టీలతో కూడిన మహాఘట్ బంధన్ నేత, ఆర్జేడీ స్థాపకుడు లాలూ ప్రసాద్ చిన్న కొడుకు తేజస్వీ ప్రసాద్ యాదవ్ తన కూటమి విజయం సాధిస్తే మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. 2000 మార్చిలో బీజేపీ-జేడీయూ కూటమి నేతగా నితీశ్ మొదటిసారి సీఎం పదవి చేపట్టారు. తర్వాత 2005 నుంచి 2014 వరకూ ముఖ్యమంత్రిగా కొనసాగారు. అనంతరం రెండుసార్లు ఎన్డీయే నుంచి వెలుపలికి వచ్చి ఆర్జేడీ, దాని మిత్రపక్షాలతో కలిసి (2015-2017, 2022-2024 జనవరి వరకు) నితీశ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఇలా బీజేపీ, ఆర్జేడీలతో వివిధ సమయాల్లో జట్టుకట్టిన జేడీయూ నేతకు ఇవే చివరి ఎన్నికలుగా భావిస్తున్నారు. మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న వెల్లడవుతాయి. ఎన్నికలకు కొద్ది నెలల ముందు జరిగిన అనేక సర్వేలు ఎన్డీయే కూటమికి విజయావకాశాలు ఉన్నాయని అంచనావేశాయి. కొన్ని సర్వేలు రెండు కూటముల మధ్య హొరాహొరీ పోటీ ఉన్నట్టు జోస్యం చెప్పాయి. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే, మహా ఘట్‌బంధన్ మధ్య ఓట్ల శాతంలో తేడా అతి స్వల్పం కావడంతో ఈసారి విజయం ఏ కూటమిదో కచ్చితంగా అంచనా వేయడం కష్టమే. అయితే, 2005 ఎన్నికల నుంచీ దాదాపు 20 ఏండ్లుగా ముఖ్యమంత్రి పదవిలో ఉన్న కారణంగా నితీశ్ కుమార్ సర్కారుపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తాను సీఎం పదవిలో కొనసాగడానికి ఉపకరించే కూటమిని అసెంబ్లీ ఎన్నికల ముందు చక్కగా గుర్తించే సామర్థ్యం 'సుశాసన్ బాబు'గా పేరుమోసిన ఈ జేడీయూ నేతకు ఉంది. అందుకే 2015 ఎన్నికల్లో ఆర్జేడీ, దాని మిత్రపక్షాలతో చేతులు కలిపి సాధించిన విజయంతో నితీశ్ మరోసారి సీఎం అయ్యారు. తిరిగి 2020 అసెంబ్లీ ఎన్నికలకు మూడేండ్ల ముందు 2017లో 'మహా' కూటమికి చెల్లుచీటీలు ఇచ్చి బీజేపీతో చేతులు కలిపారు. అయితే, నితీశ్‌పై ఆగ్రహంతో లోక్‌జన్ శక్తి (ఆర్వీ) నేత చిరాగ్ పాశ్వాన్ జేడీయూ పోటీలో ఉన్న స్థానాల్లో కిందటి ఎన్నికల్లో తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దించారు. ఫలితంగా 2020 శాసనసభ ఎన్నికల్లో జేడీయూ బలం 71 నుంచి 43కు దిగజారింది. బీజేపీ ఎమ్మెల్యేల సంఖ్య 74కు పెరిగింది. అప్పటి నుంచీ బీహార్ ఎన్డీయే సర్కారులో పెత్తనం బీజేపీ చేతుల్లోకి పోయింది. 2022లో మరోసారి జేడీయూ సీఎం పాత మిత్రపక్షమైన మహా కూటమిలో చేరి లోక్‌సభ ఎన్నికలకు కొన్ని నెలల ముందు వరకూ (2024 జనవరి) కొనసాగారు. కిందటి పార్లమెంటు ఎన్నికల ముందు ఎన్డీయేలో చేరి తొమ్మిదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. అలాగే, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 110, జేడీయూ 115 స్థానాలకు పోటీచేశాయి. కానీ, 2025 ఎన్నికల్లో రెండు పార్టీలూ 101 సీట్ల చొప్పున సమానంగా పోటీచేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో జేడీయూ బలం తగ్గిపోయి, ఎన్డీయేకు మెజారిటీ వస్తే నితీశ్ కుమార్‌కు పదోసారి ముఖ్యమంత్రి పదవి దక్కకపోవచ్చు. ఈ మధ్య ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్డీయే కూటమి నేత నితీశ్ కుమారేనని ప్రధాని మోదీ పరోక్షంగా ప్రకటించారు. కానీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాత్రం ఎన్నికల తర్వాతే ఎన్డీయే సీఎం ఎవరో నిర్ణయిస్తామని సూచనప్రాయంగా తెలిపారు. చిరాగ్ పాశ్వాన్ పార్టీకి 29 సీట్లు కేటాయించగా, మరో రెండు చిన్న భాగస్వామ్యపక్షాలైన రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం), హిందూస్తానీ ఆవామ్ మోర్చా (హెచ్ఏఎం)లకు ఆరేసి స్థానాలను ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ నేతృత్వంలోని మహా ఘట్‌బంధన్ విజయం తథ్యమని వేసిన అంచనాలను కాంగ్రెస్ అత్యాశ, అసమర్థత దెబ్బతీసేలా కనిపిస్తున్నాయి. రెండు నెలల క్రితం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర'తో పార్టీ బలోపేతమైందనే భ్రమలు హస్తం పార్టీకి శాపంలా మారాయి. కిందటి అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 27 శాతం స్ట్రయిక్ రేట్‌తో మహాకూటమి కొంపముంచింది కాంగ్రెస్. ఈ ఎన్నికల్లో మిత్రపక్షాలతో కొద్ది స్థానాల్లో పోటీపడుతున్న ఈ పార్టీ గతంలో మాదిరిగానే 20లోపు సీట్లకే పరిమితమవుతుందని భావిస్తున్నారు. 1995 ఎన్నికల తర్వాత ఏ ఎన్నికల్లోనూ కనీసం 35 సీట్లయినా దక్కించుకోలేని కాంగ్రెస్ బలహీనతే తేజస్వీ యాదవ్ విజయానికి ప్రధాన అడ్డంకి అవుతుందని ఎన్నికల విశ్లేషకుల అంచనా. ఈ ఏడాది ఆరంభంలో బీహార్ పార్టీ ఇన్‌చార్జిగా కర్ణాటకకు చెందిన పూర్వ కార్పొరేట్ కన్సల్టెంట్ కృష్ణ అల్లవారును కాంగ్రెస్ హైకమాండ్ నియమించడంతో మహా కూటమిలో సంక్షోభానికి పునాదులు పడ్డాయి. అరవైకి పైగా సీట్లలో తమ పార్టీ పోటీచేయాలనే ఆయన మంకు పట్టుదల వల్ల ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య తీవ్ర విభేదాలు, కూటమిలో సంక్షోభం తలెత్తాయి. చివరికి ప్రమాదాన్ని ఆలస్యంగా గుర్తించిన కాంగ్రెస్ హైకమాండ్ మొన్నీమధ్య రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్‌ను ఆగమేఘాల మీద పట్నా పంపించి తేజస్వీతో రాజీ చేసుకుంది. అయితే, 'తేజస్వీ ప్రాణ్' పేరుతో రూపొందించిన మహా కూటమి ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల కార్యక్రమానికి రాహుల్‌గాంధీ రాకపోవడం ఈ ఎన్నికలపై హస్తం పార్టీకి ఏ మాత్రం శ్రద్ధ లేదని రుజువు చేస్తున్నది. ఈ ఎన్నికల్లో మహాఘట్ బంధన్ మెజారిటీ సీట్లు గెలుచుకోకపోతే దానికి కాంగ్రెస్సే కారణమని చెప్పక తప్పదు. బీహార్ మహిళలకు మేలు చేసే ముఖ్యమంత్రి మహిళా ఉపాధి యోజనను ఎన్డీయే సర్కారు సెప్టెంబర్‌లో ప్రకటించింది. ఈ పథకం కింద ఇప్పటికే రూ.10,000 చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో నితీశ్ ప్రభుత్వం

## ఏకాదశి సదర్భంగా ఘణంగా కల్యాణ వేంకేశ్వరస్వామి తులసి పూజలు




మెంటాడ: (అక్షర విజేత) : మండల కేంద్రమైన మెంటాడ(శ్రీ శ్రీ శ్రీ అలివేలు మంగ పద్మావతి సహిత కల్యాణ వేకటేశ్వరస్వామి ఆలయంలో స్తిరవారం ఏకాదశి సదర్భంగాఆలయ పురోహితులుచంపంగి, గన్నేరుపున్నాగ, తులసి దళాలతో విశేష పూజలు నిర్వహించారు. మెంటాడ, పిట్టాడ,చింతలవలస, చల్లపెట, ఆంధ్ర, జిటి పేట, ఆగూరు మరియు తదితర గ్రామాల మహిళలు, యువత, అయ్యప్ప స్వామి దీక్ష చేస్తున్న స్వాములు భవానీ మూలాధార భక్తులు పెద్దఎత్తున వచ్చి స్వామివారిని విశేష పూజలతో ఆరాధించి.ధూప దీప నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులైనారు.

## చిలకలూరిపేట పురపాలక సంఘ కార్యాలయంలో చైర్మన్ రఫాని మీడియా సమావేశం




చిలకలూరిపేట (అక్షర విజేత) : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో అమృత్ పథకం రెండో విడత పనులుఅమలు చేసేందుకు శ్రీకారం-చైర్మన్ అమృత్ మొదటి దశ లో పట్టణంలో నాలుగు వేల మంచి నీటి కనెక్షన్లు ఇచ్చాం-చైర్మన్ పట్టణంలో 48 కిలోమీటర్ల మేర పైప్ లైన్ ఏర్పాటు చేసాం... ఈ పనులు 2014నుంచి2019వరకు జరిగాయి-చైర్మన్ అమృత్ పథకం పూర్తి చేసేందుకు రెండో విడత 116కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి.... వీటికి సంబంధించిన పనులు ముమ్మరం చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం-చైర్మన్ ఈ నిధులు తో ఆగిపోయిన పనులు పూర్తి చేస్తాం.... నకరికల్లు నుంచి పట్టణం వరకు నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలు కు ప్రతి రోజు త్రాగునీరు అందిస్తాం-చైర్మన్ అదేవిధంగా పట్టణంలో 3500 ట్యాప్ కనెక్షన్లు ఇచ్చి, పండరీ పురం లో 1000 ఇళ్లకు నిత్యం త్రాగునీరు అందిస్తాం-చైర్మన్ రఫాని పట్టణంలో పైప్ లికేజ్ అధికంగా ఉన్నాయని వాటి ప్రాంతంలో కొత్త పైప్ లైన్ నిర్మాణం నిర్మిస్తాం-రఫాని ఈ అమృత్ పథకం రాబోయే రెండు సంవత్సరాలు లో పూర్తి చేసి... ప్రజలు కు ఇబ్బందులు లేకుండా చూస్తాం...

## ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచండి

### నూతన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచన



తాడేపల్లిగూడెం (అక్షర విజేత) : పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలలో విశ్వాసం పెంచాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. ఇటీవల డీఎస్సీ నియామకాల లో ఎంపికైన 29 మంది ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి వశుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నియామకాలు చేపట్టిందని ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆశయాలు నెరవేర్చాలని కోరారు. ఉన్నత విద్యార్హులు కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నప్పటికీ ప్రజల్లో విశ్వాసం పెరగడం లేదని ఈ విషయం గురించి ఆలోచించాలన్నారు. ఆయా గ్రామ సర్పంచ్ లు, పెద్దలు అందరినీ సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగితే ఉపాధ్యాయ సంఖ్య కూడా పెరుగుతుందని తద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ లు హనుమ, జ్యోతి, ఉప విద్యాశాఖ అధికారి రామాంజనేయులు, కస్టర్ హెడ్ మాస్టర్లు బ్రహ్మం, జనసేన నాయకులు పుల్ల బాబి, మల్లికార్జున్, చాపల రమేష్ పాల్గొన్నారు.

## పేదల ఆర్థిక స్వావలంభనే కుటమి ప్రభుత్వం ప్రధాన అజెండా....

### ప్రభుత్వం విప్ దివ్య.




కోట నందూరు (అక్షర విజేత) : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా నిరుపేదల ఆర్థిక అవసరాలు తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తుందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు.కోఠనందూరు పర్యటనలో భాగంగా ఇవాళ(శనివారం) టీజేనగరం వచ్చిన యనమల దివ్య కు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు అనంతరం సీనియర్ నేతలు యనమల రాజేష్ చింతంనీడి అబ్బాయి మండల సీనియర్ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్ళిన యనమల దివ్య ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసారు ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ ఓవైపు సంక్షేమ పథకాలను అమలు పరుస్తూనే మరో వైపు సమాంతరంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.పేదల ఆర్థిక స్వావలంభనే కూటమి ప్రధాన అజెండా అని యనమల దివ్య పేర్కొన్నారు.అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన బొద్దవరం గ్రామానికి చెందిన సుర్ల రాజబాబు కుటుంబానికి ఎమ్మెల్యే 5లక్షల భీమా చెక్కును అందజేసారు ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు గాడి రాజబాబు, అంకంరెడ్డి రమేష్,పెనుమచ్చ నాగేశ్వరరావు, పోతల సూరిబాబు గొర్లి అచ్చియ్య నాయుడు,పెంటకోట భాస్కర సత్యనారాయణ, దంతులూరి చిరంజీవి రాజు,బంటుపల్లి వెంకటేశ్వర రావు రుత్తల శ్రీనివాస్ ,సామినీడి కృష్ణార్జున , వేగి గోపి, సుర్ల అప్పలనాయుడు,సుర్ల రాంబాబు ,సుర్ల సావిత్రి,సుర్ల నాని, సుర్ల నాగేశ్వరరావు వాసం నాగేశ్వరరావు, షేక్ నవాబ్ జానీ,బోడపాటి సత్యనారాయణ, పంపనబోయిన శివన్నారాయణ, ఎల్ ఎస్ ఎన్ మూర్తి,గాది రాము , గెడ్డం కొండయ్య నాయుడు బయలపూడి శ్రీరామ్మూర్తి , మిరియాల సత్యనారాయణ, పంపనబోయిన గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మండలం, సాతులూరులో పోలీసుల కార్డెన్ సెర్చ్

### మారణాయుధాలు, వాహనాలు సీజ్ సాతులూరు



సాతులూరు (అక్షర విజేత) : నాదెండ్ల మండలం, సాతులూరు గ్రామంలో పోలీసులు విస్తృత స్థాయిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 28 వాహనాలను సీజ్ చేయడంతో పాటు పెద్ద మొత్తంలో మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పర్యవేక్షణ: డీఎస్పీ హనుమంతరావు పర్యవేక్షణలో ఈ తనిఖీలు జరిగాయి. తనిఖీలు: పోలీసులు ఇంటింటికి వెళ్లి ప్రతి గృహాన్ని, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.లి వాహనాలు: సరైన పత్రాలు లేని 28 ద్విచక్ర వాహనాలు (బైక్‌లు) సీజ్ చేయబడ్డాయి. మారణాయుధాలు: గొడ్డళ్లు, కొడవళ్లు, పలుగులు వంటి మారణాయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ విస్తృత తనిఖీల్లో చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బరాయుడు, చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్, పలువురు ఎస్ఐలతో పాటు 70 మంది పోలీసులు పాల్గొన్నారు.పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, నేర కార్యకలాపాలను అరికట్టడానికి ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలుస్తోంది. సరైన పత్రాలు లేని వాహనదారులపై, అలాగే అక్రమంగా మారణాయుధాలు కలిగి ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# ఉద్యమ స్ఫూర్తితో పోరాటం చేయాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమ సుందర్



తాడేపల్లిగూడెం (అక్షర విజేత) : పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: కార్మికోద్యమ వ్యవస్థాపకుల ఉద్యమ స్ఫూర్తితో కార్మికహక్కుల పరిరక్షణకోసం పోరాటాలు సాగించాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ పిలుపు ఇచ్చారు. ఎఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .తాడేపల్లిగూడెం ఏరియాలోని పలు కార్మిక కేంద్రాల్లో , యూనియన్ కార్యాలయాల్లో , గ్రామాల్లో సుమారు ముప్పై కేంద్రాల్లో పతాకావిష్కరణలు చేశారు.. ఆయా ఆవరణలను ఎఐటియుసి తోరణాలతో అలంకరించారు. రంగురంగుల ముగ్గులతో శుభాకాంక్షలు తెలిపారు. వివిధ సమావేశాల్లో ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్, ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు, కార్యదర్శి మందలపర్తి హరీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు, కార్యనిర్వాహక కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, భవన నిర్మాణ 26కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడారు. ఎఐటియుసి పోరాట చరిత్రను వారు వివరించారు. నవంబర్ 26 న జాతీయ స్థాయి నిరసన దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.

### ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు

డి.సోమసుందర్ మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి హక్కులు లేని బ్రిటిష్ పాలనాకాలంలో 1920 అక్టోబర్ 31 న ఎఐటియుసి ఆవిర్భవించిందని, జాతీయోద్యమ వీరులు దీనికి సారధ్యం వహించారని, నాటి వ్యవస్థాపక నాయకులు కార్మికులకోసం ఎన్నో పోరాటాలు చేశారని, ఏళ్ళతరబడి జైళ్ళలో మగ్గిపోయారని, ప్రాణాలు సైతం తృణప్రాయంగా అర్పించారని వారి పోరాటాలు, త్యాగాలతోనే కొన్ని కార్మికచట్టాలు అమలులోకి వచ్చాయని అన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో ఎఐటియుసి ప్రముఖపాత్ర పోషించిందనీ, కార్మిక, సామాజిక అజెండాను గట్టిగా ముందుకు తేవడంలో గొప్ప కృషి చేసిందని సోమసుందర్ గుర్తు చేశారు. రాజ్యాంగ ఆదర్శాల రూపకల్పనలో సైతం ఎఐటియుసి భావజాలం పాత్ర కీలకంగా పనిచేసిందని అన్నారు. రానున్న నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం రోజున కేంద్ర కార్మికసంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త నిరసనదినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ అప్పట్లో తీవ్ర నిర్బంధాలు అనుభవిస్తూ కూడా ఎన్నో పోరాటాలు చేసి కార్మికహక్కులను, కార్మికచట్టాలను ఎఐటియుసి నేతలు సాధించారని అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో ఎలాంటి పాత్ర లేనివారు, శ్రామికులపట్ల గౌరవం లేనివారు రాజ్యాధికారం చెలాయిస్తూ కార్మికహక్కులను హరిస్తున్నారని, కార్పొరేట్ వర్గాలకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. మందలపర్తి హరీష్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంనాడు కార్మికనేతలు సాధించిన హక్కులను నేటి పాలకులు హరిస్తున్నారని, అలనాటి నేతల పోరాట స్ఫూర్తితో కార్మికహక్కుల పరిరక్షణకోసం రెట్టింపు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎఐటియుసి పతాకాన్ని ఓసూరి వీర్రాజు, ఏరియా ఆస్పత్రివద్ద సీనియర్ కార్మికులు సత్యనారాయణ, రమణమ్మ, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయం వద్ద భాషా, శివకుమార్, భవననిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద పడాల శ్రీనివాస్, సి.డబ్ల్యూ.సి.గోడౌన్ వద్ద సింహాచలం, మార్కెట్ యార్డ్ వద్ద మేళం నాగరాజు, అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద సీనియర్ కార్మికుడు సత్యనారాయణ ఎఐటియుసి పతాకాలను ఎగురవేశారు. ఏరియా లోని పలుగ్రామాల్లో భవన నిర్మాణ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎఐటియుసి నాయకులు కొడమంచిలి చంద్రరావు, మార్లపూడి కాటమరాజు, ఉప్పాటి నాగరాజు, మండేలి రామకృష్ణ, మండేల్లి సత్యనారాయణ, రౌతు రాజేష్, శివశంకర్, ధనాల రవి, విజయ, కనకమహాలక్ష్మి, జయసుధ, చోడగిరి వెంకటరమణ, అత్తిలి బాబీ, కోడె సాయిబాలాజీ, కే.రాంబాబు, యాలం నర్సన్న, తాడేపల్లి వెంకటేష్, ఏడుకొండలు, గాది శ్రీను, విజయకుమార్, నానీ, నాగేంద్ర, ఐ.ఎన్.కుమార్, వెంకట లక్ష్మీ, కుమారి, సురేష్, సత్తిబాబు,అప్పారావు నాయకత్వం వహించారు.

# మన్యం జిల్లా వద్దు, విజయనగరం జిల్లా ముద్దు

### తెర వెనుక రాజకీయాలు వద్దు

### పార్టీలు కతీతంగా కలిసి పోరాటం చేద్దాం

### స్వార్ధ ప్రయోజనాలను విడనాడండి

### మండల ప్రజల మనోభావాలను దెబ్బ తీయకండి.

### పత్రికా సమావేశంలో వైసిపి నేతలు డిమాండ్



మెంటాడ: (అక్షర విజేత) : మెంటాడ మండలాన్ని మన్యం జిల్లాలో ఉంటుందని ప్రస్తుత జిల్లాల పునర్ విభజన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనలు, ఆదేశాల వల్ల మెంటాడ మండలాన్ని మన్యం జిల్లాకే పరిమితం అవుతుందని మండల ప్రజల ఆందోళన చెందుతున్నారు. నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం వైసిపి నేతలు, ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన పత్రికా సమావేశం నిర్వహించారు. పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడుతూ గతంలో విజయనగరం జిల్లాలో ఈ మండలాన్ని ఉంచాలని అన్ని పార్టీల సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడం జరిగింది. అప్పట్లో వైసిపి అధికారంలో ఉన్నప్పటికీ మండల ప్రజల ఇబ్బందులు, మనోభావాలు గుర్తించి జిల్లా మంత్రుల సహకారంతో విజయనగరం జిల్లాలో కొనసాగాలని ఆదేశాలు వచ్చాయి. ప్రస్తుత ప్రభుత్వ మండల నేతలు స్వార్ధ ప్రయోజనాలు చూసుకుంటున్నారని వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. మెంటాడ మండల వాసులు మన్యం జిల్లా పార్వతీపురం వెళ్లాలంటే రాను పోను 180 కిలోమీటర్లు వ్యయ ప్రయాసలు పడవలసి ఉంటుంది. ప్రస్తుతం విజయనగరం జిల్లాలో ఉంటున్న మెంటాడ మండల వాసులు విజయనగరం జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే కేవలం 30 కిలోమీటర్లు మాత్రమే నని చెప్పారు. ఇతర పార్టీ నేతలు తమ స్వార్ధపర రాజకీయాల కోసం తెర వెనక రాజకీయం చేయవద్దని నేతలు విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు కలిసికట్టుగా పోరాడితేనే విజయనగరం జిల్లాలో మన మండలం కొనసాగుతుందని సమావేశంలో పేర్కొన్నారు. మండలంలో యువత, విశ్రాంతి ఉద్యోగులు, వైసిపి పార్టీ కార్యకర్తలు, ప్రజలు, మహిళలు ఉద్యమాలకు ప్రణాళికలు రూపొందించు కోవడం జరుగుతుందని నేతలు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు రాయిపల్లి రామారావు, జిల్లా ప్రాదేశిక అధికార ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు, వైస్ ఎంపీపీ సారిక ఈశ్వరరావు, పిట్టాడ సర్పంచ్ కాపారపు పైడిపు నాయుడు, వైసీపీ పార్టీ సీనియర్ నేత రెడ్డి రాజప్పల నాయుడు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంత అభివృద్ధి తోడుగా మేకపాటి కుటుంబం

### మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి

### స్వంత నిధులతో కంపసముద్రం,

### బాటలో వాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవం




,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : (అక్షర విజేత) : మెట్ట నియోజకవర్గమైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల అభివృద్ధికి మేకపాటి కుటుంబం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి పేర్కొన్నారు.మర్రిపాడు మండలం కంపసముద్రం, బాట గ్రామాల్లో స్వంత నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్ లను ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మేకపాటి పృధ్విరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులతో కలసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల అభివృద్ధికి తామెప్పుడూ ఉంటామని, పిలిస్తే పలికే దూరంలో ఉంటామని అన్నారు. ఎన్నికల సమయంలో ఎందరో మభ్య పెట్టే మాటలు చెబుతుంటారని, తాము అలా కాదని, చెప్పిన మాట మీద నిలబడుతామన్నారు.కంపసముద్రం, బాట గ్రామాల్లోని కాలనీల్లో తాగునీటి సమస్య ఉందని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్వంత నిధులు వెచ్చించి ప్రజలకు అందుబాటులో ఉండేలా వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు.స్థానికంగా ఉండేవారు ఘర్షణలకు, తగవులను ఎన్నికలకు తీసుకురాకుండా గ్రామాభివృద్ధికి అందరం కృషి చేద్దామని, మన ప్రాంత క్షేమం కోరే వారికి ప్రజలంతా తోడుగా నిలవాలని, మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని వివరించారు. మేకపాటి కుటుంబం మన ప్రాంత అభివృద్ధికి ఎప్పుడూ ముందుటుందని అన్నారు.తాను శాసనసభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో విద్యాభివృద్ధి కోసం ఎంతో తోడ్పాటునందించామని, ఇక్కడ డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఫీజు రీయంబర్స్ మెంట్ కారణంగా మన ప్రాంతంలో కూడా విద్యాధికులు అధికంగానే ఉన్నారన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మెస్ ఛార్జీలు కూడా విద్యార్థులకు తీసుకురావడంతో ఇంకా చదువుకునే వారి సంఖ్య పెరిగిందని, ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నామన్నారు. ఎన్నికల సమయంలో మభ్య పెట్టేందుకు చేసే పనులు కావని, ఇంకా ఎన్నికలకు మూడున్నర సంవత్సరాలు ఉందని, మన ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ఈ వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మన ప్రాంత అభివృద్ధి కోసమే శ్రమిస్తున్నామని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మేకపాటి వారంటే గొప్ప పేరు ఉందని, అక్కడ హాజరైన ఓ వ్యక్తి మేకపాటి కుటుంబం అంటేనే రెండు రాష్ట్రాల్లోని గొప్ప పేరుందని చెప్పుకొచ్చారని, ప్రముఖ నటులు చిరంజీవి దగ్గరి బంధువే ఈ మాటలు చెప్పారని, అదే మేకపాటి కుటుంబం తెచ్చుకున్న పేరు అన్నారు.మేకపాటి కుటుంబం ఎప్పుడూ సంపాదించిన దాంతోనే అందరికి మంచి చేయాలనే కృషి చేశామని, ఇప్పటి వరకు ఇతరుల సొమ్ము ఆశించలేదని, అది మాకు దేవుడిచ్చిన గుణమని పేర్కొన్నారు. హైలెవల్ కెనాల్, రిజర్వాయర్ మన ప్రభుత్వంలో పూర్తవుతుందని, రిజర్వాయర్ పూర్తయితే 20 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాంతానికి ఇచ్చిన వరమని, దివంగత మంత్రి గౌతమ్ రెడ్డితో కూడా ఈ విషయం చెప్పానని, కంపసముద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో తప్పకుండా రిజర్వాయర్ పూర్తి చేస్తామని చెప్పారని, అయితే ఆయన నాకంటే ముందుగానే మనల్ని వదిలివెళ్లిపోయారని, తప్పకుండా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే విధంగా మా కుటుంబం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# 20 నెలల్లో రూ.55వేలకోట్ల పింఛన్లు అందించిన ఘనత చంద్రబాబుదే : మాజీమంత్రి ప్రత్తిపాటి.


చిలకలూరిపేట నియోజక వర్గం (అక్షర విజేత) : ఆర్థిక ఇబ్బందులున్నా.. ఆదాయం లేకున్నా ప్రజాసంక్షేమం..సంతోషమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. రాష్ట్రాన్ని పెనువిపత్తు కబళించినా.. తీవ్ర నష్టం జరిగినా పింఛన్ల పండుగ ఆగలేదు దేశంలో ఏ నాయకుడికి లేని పేరు..ప్రతిష్ఠలు, విశ్వసనీయత చంద్రబాబుకు ఉండటం ప్రజలకు, రాష్ట్రానికి గర్వకారణం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి. కూటమిప్రభుత్వం ప్రజల సంతోషం, సంక్షేమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తోందో చెప్పడానికి పింఛన్ల పంపిణీయే నిదర్శనమని, కేవలం 20 నెలల్లో రూ.55వేలకోట్లను పింఛన్ల రూపంలో పేద, మధ్య తరగతి వర్గాలకు అందించిన ఘనత చంద్రబాబుదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన కూటమినాయకులతో కలిసి పట్టణంలోని 37, 38 వార్డులు, మూడు మండలాల పరిధిలోని లింగంగుంట్ల, అప్పాపురం, దింతెనపాడు గ్రామాల్లో పేదలసేవలో కార్యక్రమలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రము.. ఏ ముఖ్యమంత్రికి సాధ్యం కాని విధంగా చంద్రబాబు రాష్ట్రంలోని పేదలకు సామాజిక పింఛన్లు అందిస్తున్నారని, ఆదాయవనరులు లేకపోయినా కూడా ప్రజాసంక్షేమానికి ఆయన ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రానికి ఎన్ని సమస్యలున్నా ప్రతినెలా ఠంచన్ గా 1వ తేదీన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులకు పింఛన్లు అందిస్తున్నది మన రాష్ట్రమేనన్నారు. మొంథా విపత్తు రాష్ట్రాన్ని కబళించి, తీవ్ర నష్టం కలిగించినా ఏపీలో పింఛన్ల పంపిణీ ఆగలేదంటే అందుకు ప్రధాన కారణం చంద్రబాబు నాయకత్వమేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.




### రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరిగితే.. వైసీపీకి, జగన్ కు బాధ..

చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరగడాన్ని వైసీపీ భరించలేకపోతోంది. నిత్యం ఏడుస్తూ సమర్థంగా పనిచేస్తున్న కూటమిప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతోంది. రాష్ట్రంలో బాధపడే వారు ఎవరైనా ఉన్నారంటే అది వైసీపీ.. జగన్ మోహన్ రెడ్డేనని, ప్రజలకు పింఛన్లు పంచడాన్ని కూడా ఓర్చుకోలేని స్థితిలో ఉన్నారని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. ప్రజా సంక్షేమం..రాష్ట్రాభివృద్ధి అనే నిరంతర ప్రక్రియను కూటమిప్రభుత్వం కొనసాగిస్తుందని, దాంతో వైసీపీ బాధతో కుంగి..కృశించి చివరకు రాజకీయాల నుంచే కనుమరుగు అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. పవన్ కల్యాణ్ చెప్పినట్టు చంద్రబాబు నాయకత్వం సుదర్ఘీ కాలం కొనసాగడం ఖాయమని, ఇతర రాష్ట్రాలు, ముఖ్యమంత్రులు మన ముఖ్యమంత్రి పనితీరును నిత్యం గమనిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. దేశంలో ఏ నాయకుడికి లేని పేరు, ప్రతిష్ఠలు.. విశ్వసనీయత చంద్రబాబుకే ఉండటం తెలుదేశంపార్టీకి, ప్రజలకు గర్వకారణమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, మద్దుమాల రవి, కోడె హనుమంతరావు, కందిమల్ల రఘురామారావు, తుబాటి కిషోర్, జంగా వినాయకరావు, నెల్లూరి హరిబాబు, చౌదరి, తోకల రాజేష్, మాణిక్యారావు, పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఎమ్మార్వో లు, ఎంపిడివోలు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొంపముంచిన వాట్సాప్ మెస్సేజ్.. రూ.22కోట్ల ఐటీ నోటీసు.. చివరకు ట్విస్ట్ అదుర్స్..




ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తికి వాట్సాప్ చాట్ ఆధారంగా నోటీసులు రావడం చర్చనీయాంశంగా మారింది. ఓ వ్యక్తి మొబైల్‌లో లభించిన చాట్ ఆధారంగా అధికారులు రూ.22కోట్లు పెట్టుబడులకు సంబంధించిన ఈ నోటీసులు పంపించారు. దీంతో సదరు వ్యక్తి అవాక్కయ్యాడు. తాను ఎలాంటి పెట్టుబడులు పెట్టలేదని తెలిపారు. చివరకు ట్రిబ్యునల్ ఏం తీర్పు ఇచ్చిందంటే..?కొంపముంచిన వాట్సాప్ మెస్సేజ్.. రూ.22కోట్ల ఐటీ నోటీసు.. చివరకు ట్విస్ట్ అదుర్స్..ఒక సాధారణ వాట్సాప్ చాట్‌ను ఆధారం చేసుకొని.. ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తికి ఐటీ నోటీసులు వచ్చాయి. ఏకంగా రూ.22 కోట్ల విలువైన వెల్లడించని పెట్టుబడులు పెట్టారని ఆరోపిస్తూ ఐటీ శాఖ నోటీసు పంపడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే సరైన ఆధారాలు లేనందున ఈ మొత్తాన్ని కొట్టివేస్తూ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ సంచలన నిర్ణయం తీసుకుంది.వాట్సాప్ ఆధారంగా..ఐటీ అధికారులు ఒక రియల్ ఎస్టేట్ కంపెనీపై దాడులు నిర్వహించినప్పుడు.. డాక్యుమెంట్స్‌తో పాటు అక్కడున్న వ్యక్తి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్ నుంచి కొన్ని కీలకమైన వాట్సాప్ మెస్సేజులు, ఎన్వలప్‌లు అధికారులకు లభ్యమయ్యాయి. ఈ చాట్‌లలో పెట్టుబడి, వడ్డీ వివరాలు ఉన్నాయని, ఒక ఎన్వలప్‌పై ఢిల్లీకి చెందిన ఆ వ్యక్తి పేరు కూడా ఉందని ఐటీ శాఖ తెలిపింది. దీని ఆధారంగా ఆ వ్యక్తి ఒక ప్రైవేట్ కంపెనీతో హామీ ఇచ్చిన రిటర్న్ స్కీమ్‌లో రూ.22 కోట్లు నగదు పెట్టుబడి పెట్టారని అధికారులు నిర్ధారించారు.ఈ క్రమంలో ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లు 153%జ%, 69 కింద చర్యలు చేపట్టారు. పన్ను, వడ్డీని డిమాండ్ చేస్తూ అతనికి నోటీసులు ఇచ్చారు. నోటీసు అందుకున్న వ్యక్తి ఐటీ శాఖ ఆరోపణలను ఖండించారు. తాను ఎటువంటి పెట్టుబడులు పెట్టలేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వాట్సాప్ తన ఫోన్ నుండి కాకుండా ఇతరుల నుంచి వచ్చిన డేటా కాబట్టి ఖచ్చితమైన రుజువు లేకుండా వాటిని సాక్ష్యంగా పరిగణించలేమని ఆయన వాదించారు. తన పేరును తప్పుగా ఆపాదించారని తెలిపారు.కేసు కొట్టేసిన ట్రిబ్యునల్ ఈ కేసుపై ఢిల్లీ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ సమగ్ర దర్యాప్తు నిర్వహించింది. ఐటీ శాఖ సమర్పించిన డిజిటల్ డేటాలో ఎటువంటి ఖచ్చితమైన ఆధారాలు లేదా సంతకాలు లేవు. పేర్కొన్న ఎన్వలప్‌లలో వ్యక్తి పేరు స్పష్టంగా లేదు. లావాదేవీలు నిజంగా జరిగాయని నిరూపించడానికి ఎటువంటి పత్రాలు లేదా ఒప్పందాలు లేవు. వీటిని పరిగణలోకి తీసుకున్న ట్రిబ్యునల్.. కేసును కొట్టేసింది. వాట్సాప్ చాట్‌ల వంటి ఎలక్ట్రానిక్ డేటాను వ్యక్తి ధృవీకరించడం లేదా ఇతర డాక్యుమెంట్లు ఉంటేనే సాక్ష్యంగా పరిగణించడానికి అవకాశం ఉంటుందని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. ఈ తీర్పు డిజిటల్ డేటా వినియోగం, పన్ను చట్టాల అమలు, పౌరుల ప్రైవసీ విషయంలో ఒక మైలురాయిగా నిలిచింది.కొంపముంచిన వాట్సాప్ మెస్సేజ్.. రూ.22కోట్ల ఐటీ నోటీసు.. చివరకు ట్విస్ట్ అదుర్స్..ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తికి వాట్సాప్ చాట్ ఆధారంగా నోటీసులు రావడం చర్చనీయాంశంగా మారింది. ఓ వ్యక్తి మొబైల్‌లో లభించిన చాట్ ఆధారంగా అధికారులు రూ.22కోట్లు పెట్టుబడులకు సంబంధించిన ఈ నోటీసులు పంపించారు. దీంతో సదరు వ్యక్తి అవాక్కయ్యాడు. తాను ఎలాంటి పెట్టుబడులు పెట్టలేదని తెలిపారు. చివరకు ట్రిబ్యునల్ ఏం తీర్పు ఇచ్చిందంటే..?ఒక సాధారణ వాట్సాప్ చాట్‌ను ఆధారం చేసుకొని.. ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తికి ఐటీ నోటీసులు వచ్చాయి. ఏకంగా రూ.22 కోట్ల విలువైన వెల్లడించని పెట్టుబడులు పెట్టారని ఆరోపిస్తూ ఐటీ శాఖ నోటీసు పంపడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే సరైన ఆధారాలు లేనందున ఈ మొత్తాన్ని కొట్టివేస్తూ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ సంచలన నిర్ణయం తీసుకుంది.వాట్సాప్ ఆధారంగా..ఐటీ అధికారులు ఒక రియల్ ఎస్టేట్ కంపెనీపై దాడులు నిర్వహించినప్పుడు.. డాక్యుమెంట్స్‌తో పాటు అక్కడున్న వ్యక్తి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్ నుంచి కొన్ని కీలకమైన వాట్సాప్ మెస్సేజులు, ఎన్వలప్‌లు అధికారులకు లభ్యమయ్యాయి. ఈ చాట్‌లలో పెట్టుబడి, వడ్డీ వివరాలు ఉన్నాయని, ఒక ఎన్వలప్‌పై ఢిల్లీకి చెందిన ఆ వ్యక్తి పేరు కూడా ఉందని ఐటీ శాఖ తెలిపింది. దీని ఆధారంగా ఆ వ్యక్తి ఒక ప్రైవేట్ కంపెనీతో హామీ ఇచ్చిన రిటర్న్ స్కీమ్‌లో రూ.22 కోట్లు నగదు పెట్టుబడి పెట్టారని అధికారులు నిర్ధారించారు.ఈ క్రమంలో ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లు 153%జ%, 69 కింద చర్యలు చేపట్టారు. పన్ను, వడ్డీని డిమాండ్ చేస్తూ అతనికి నోటీసులు ఇచ్చారు. నోటీసు అందుకున్న వ్యక్తి ఐటీ శాఖ ఆరోపణలను ఖండించారు. తాను ఎటువంటి పెట్టుబడులు పెట్టలేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వాట్సాప్ తన ఫోన్ నుండి కాకుండా ఇతరుల నుంచి వచ్చిన డేటా కాబట్టి ఖచ్చితమైన రుజువు లేకుండా వాటిని సాక్ష్యంగా పరిగణించలేమని ఆయన వాదించారు. తన పేరును తప్పుగా ఆపాదించారని తెలిపారు.కేసు కొట్టేసిన ట్రిబ్యునల్‌ఈ కేసుపై ఢిల్లీ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ సమగ్ర దర్యాప్తు నిర్వహించింది. ఐటీ శాఖ సమర్పించిన డిజిటల్ డేటాలో ఎటువంటి ఖచ్చితమైన ఆధారాలు లేదా సంతకాలు లేవు. పేర్కొన్న ఎన్వలప్‌లలో వ్యక్తి పేరు స్పష్టంగా లేదు. లావాదేవీలు నిజంగా జరిగాయని నిరూపించడానికి ఎటువంటి పత్రాలు లేదా ఒప్పందాలు లేవు. వీటిని పరిగణలోకి తీసుకున్న ట్రిబ్యునల్.. కేసును కొట్టేసింది. వాట్సాప్ చాట్‌ల వంటి ఎలక్ట్రానిక్ డేటాను వ్యక్తి ధృవీకరించడం లేదా ఇతర డాక్యుమెంట్లు ఉంటేనే సాక్ష్యంగా పరిగణించడానికి అవకాశం ఉంటుందని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. ఈ తీర్పు డిజిటల్ డేటా వినియోగం, పన్ను చట్టాల అమలు, పౌరుల ప్రైవసీ విషయంలో ఒక మైలురాయిగా నిలిచింది.

## మన దేశంలో ప్రజలు పన్ను చెల్లించని రాష్ట్రం ఏదో తెలుసా..?




ఉత్తర భారతదేశంలోని ఈ రాష్ట్రం పన్ను రహిత రాష్ట్రం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(%ఫ్%), ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 10(26ప్రకారం.. ఈ రాష్ట్ర ప్రజలు వారి ఆదాయంతో సంబంధం లేకుండా ఆదాయపు పన్ను చెల్లించకుండా పూర్తిగా మినహాయింపు పొందారు..ఖీతీవవ క్ష్ఘవ%: భారతదేశంలో ఇతర దేశాల మాదిరిగానే పన్ను వ్యవస్థ ఉంది. భారతదేశంలో ఆదాయపు పన్ను అనేది వ్యక్తులు, వ్యాపారాలు, ఇతర సంస్థలు సంపాదించిన ఆదాయంపై భారత ప్రభుత్వం విధించే ప్రత్యక్ష పన్ను. ఆదాయపు పన్ను చట్టం, 1961 నిబంధనల ప్రకారం ఈ పన్ను వసూలు చేస్తారు. దీనిని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు నిర్వహిస్తుంది. కానీ భారతదేశంలో పన్ను రహిత రాష్ట్రం ఒకటి ఉందని మీకు తెలుసా? ఇక్కడ నివసించే ప్రజలు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదు. దానికి కారణం ఏమిటి?ఇది కూడా చదవండి: వినియోగదారురులకు శుభవార్త.. తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర!తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. వారికి రూ.5 లక్షలుఉత్తర భారతదేశంలోని సిక్కిం రాష్ట్రం పన్ను రహిత రాష్ట్రం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(%ఫ్%), ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 10(26ప్రకారం.. ఈ రాష్ట్ర ప్రజలు వారి ఆదాయంతో సంబంధం లేకుండా ఆదాయపు పన్ను చెల్లించకుండా పూర్తిగా మినహాయింపు పొందారు.ఇది కూడా చదవండి: : విద్యార్థులకు గుడ్‌న్యూస్.. నవంబర్ మొదటి వారంలో భారీగా సెలవులుసిక్కిం 330 సంవత్సరాలకు పైగా ఒక రాచరిక రాష్ట్రం పాలించిన రాష్ట్రం. 1975లో సిక్కిం భారతదేశంలో భాగమైంది. అయితే, భారతదేశంతో విలీనం అయినప్పటికీ సిక్కింలో పాత పన్ను వ్యవస్థనే కొనసాగుతోంది. రాష్ట్ర పన్ను మాన్యువల్ ప్రకారం.. రాష్ట్ర పౌరుడు తమ ఆదాయంపై కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అలాగే, సిక్కిం నివాసితులు భారతీయ సెక్యూరిటీలు, మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేటప్పుడు పాన్ వివరాలను అందించాల్సిన అవసరం లేదు. అదే సమయంలో అద్దెతో సహా రాష్ట్రం వెలుపల నుండి వచ్చే ఆదాయం పన్నుకు లోబడి ఉంటుంది. సిక్కింలోని మహిళలు ఏప్రిల్ 1, 2008 తర్వాత సిక్కింలో శాశ్వత నివాసి కాని వ్యక్తిని వివాహం చేసుకుంటే వారు కూడా రాష్ట్ర పన్ను ప్రయోజనాలకు అర్హులు కారు. అదేవిధంగా, త్రిపుర, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, లడఖ్‌లోని గిరిజనులకు కూడా

# కేవలం 13 రోజుల్లోనే భారీగా తగ్గిన బంగారం ధర.. వెండి ఎంత తగ్గిందో తెలుసా?

ప్రస్తుతం బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. ఇటీవల భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా దిగి వస్తున్నాయి. అయితే గత 13 రోజులుగా ధరలను పరిశీలిస్తే భారీగా తగ్గుముఖం పడుతున్నాయి.. బంగారం, వెండి ధరల పెరుగుదల వినియోగదారులకు పెద్ద షాక్ ఇస్తోంది. అయితే ప్రస్తుతం దిగి వస్తోంది. నిన్నటితో పోలిస్తే తులం బంగారంపై రూ.280 తగ్గుముఖం పట్టింది. గతంలో తులం బంగారం ధర రూ.1 లక్ష 32 వేలు దాటింది. ఇక వెండి ధర కిలోకు రెండు లక్షల చేరువులోకి వెళ్లింది. ప్రస్తుతం ఇది కూడా భారీగానే దిగి వస్తోంది. కానీ గత 13 రోజుల్లో రెండు లోహాలలో గరిష్ట తగ్గుదల నమోదైంది. ఈరోజు ఉదయం సెషన్‌లో గుడ్‌రిటర్న్స్ ప్రకారం.. వెండి ధర రూ. 1 లక్ష 52 వేల, బంగారం ధర 10 గ్రాములకు రూ. 1 లక్ష 23 వేల వరకు ఉంది. గత 13 రోజుల్లో, వెండి 25 వేలకు పైగా, బంగారం రూ. 10 వేల వరకు తగ్గివంది. ఇది కూడా చదవండి: విద్యార్థులకు గుడ్‌న్యూస్.. నవంబర్ మొదటి వారంలో భారీగా సెలవులుఇక ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్‌ప్రకారం, బంగారం, వెండి తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల అక్టోబర్ 31న, 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,19,620, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,09,570. 18 క్యారెట్ల బంగారం ఇప్పుడు రూ.89,710. ఉంది. నవంబర్ 1న తులం ధర రూ.1లక్షా 23 వరకు ఉంది. ఫ్యూచర్స్ మార్కెట్, అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం మరియు వెండిపై పన్ను లేదా సుంకం లేదు. అయితే, సుంకాలు, పన్నులు బులియన్ మార్కెట్‌లో చేర్చనందున ధరల్లో తేడా ఉండవచ్చు.బంగారం ధర ఎందుకు తగ్గింది?ధంతేరస్, దీపావళి వంటి పండుగల సమయంలో బంగారం, వెండి డిమాండ్ తగ్గింది. కొనుగోలుదారులు పెట్టుబడులు ఉపసంహరించుకోవడం బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపింది. లాభాల స్వీకరణ కూడా అమ్మకాలు పెరగడానికి దారితీసింది. రిలేటివ్ స్ట్రెంత్ ఇండెక్స్ (%=ూ×%) వంటి సాంకేతిక సూచికల ప్రకారం.. ట్రెండ్ ఫాలోవర్లు, డీలర్లు పెద్ద మొత్తంలో బంగారం, వెండిని విక్రయించడం ద్వారా డబ్బు సంపాదించారు. ఫలితంగా, రెండు లోహాల ధరలు పడిపోయాయి. భౌగోళిక రాజకీయ పరిణామాలు సడలించాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కాకుండా, ప్రపంచంలో శాంతి నెలకొని ఉంది. ఇది బంగారం డిమాండ్‌ను ప్రభావితం చేసింది. బంగారంలో పెట్టుబడి సురక్షితమైనదిగా పరిగణిస్తారు. ఆర్థిక సంక్షోభాల సమయంలో బంగారం విలువ పెరుగుతోంది.ఇది కూడా చదవండి: మళ్లీ అదే జోరు.. తెలుగు రాష్ట్రాల్లో తులం బంగారం ధర ఎంతంటే..ఈ సంవత్సరం ధరలు ఎంత పెరిగాయి? ఈ సంవత్సరం ఇప్పటివరకు బంగారం ధర రూ.43,091 పెరిగింది. డిసెంబర్ 31, 2024న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.76,162గా ఉంది. అక్టోబర్ 31 నాటికి 10 గ్రాములకు రూ.1,23,000 వరకు చేరింది. వెండి ధర రూ.59,583 పెరిగింది. డిసెంబర్ 31, 2024న ఒక కిలో వెండి ధర రూ.86,017గా ఉంది. ఇప్పుడు ఈ ధర కిలోకు రూ.1,50,000 వరకు ఉంది. ఇక గత 13 రోజుల్లో అంటే అక్టోబర్ 31 వరకరు వెండి 25 వేలకు పైగా, బంగారం రూ.10,246 తగ్గాయి. కేవలం 13 రోజుల్లోనే భారీగా తగ్గిన బంగారం ధర.. వెండి ఎంత తగ్గిందో తెలుసా? ప్రస్తుతం బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. ఇటీవల భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు వినియోగదారులకు



ఉపశమనం కలిగించేలా దిగి వస్తున్నాయి. అయితే గత 13 రోజులుగా ధరలను పరిశీలిస్తే భారీగా తగ్గుముఖం పడుతున్నాయి..బంగారం, వెండి ధరల పెరుగుదల వినియోగదారులకు పెద్ద షాక్ ఇస్తోంది. అయితే ప్రస్తుతం దిగి వస్తోంది. నిన్నటితో పోలిస్తే తులం బంగారంపై రూ.280 తగ్గుముఖం పట్టింది. గతంలో తులం బంగారం ధర రూ.1 లక్ష 32 వేలు దాటింది. ఇక వెండి ధర కిలోకు రెండు లక్షల చేరువులోకి వెళ్లింది. ప్రస్తుతం ఇది కూడా భారీగానే దిగి వస్తోంది. కానీ గత 13 రోజుల్లో రెండు లోహాలలో గరిష్ట తగ్గుదల నమోదైంది. ఈరోజు ఉదయం సెషన్‌లో గుడ్‌రిటర్న్స్ ప్రకారం.. వెండి ధర రూ. 1 లక్ష 52 వేల, బంగారం ధర 10 గ్రాములకు రూ. 1 లక్ష 23 వేల వరకు ఉంది. గత 13 రోజుల్లో, వెండి 25 వేలకు పైగా, బంగారం రూ. 10 వేల వరకు తగ్గివంది.ఇది కూడా చదవండి: %హాఎ్త్రశీశీ ఎశీశ్రీఅఘఎం%: విద్యార్థులకు గుడ్‌న్యూస్.. నవంబర్ మొదటి వారంలో భారీగా సెలవులుఇక ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ) ప్రకారం, బంగారం, వెండి తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల అక్టోబర్ 31న, 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,19,620, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,09,570. 18 క్యారెట్ల బంగారం ఇప్పుడు రూ.89,710. ఉంది. నవంబర్ 1న తులం ధర రూ.1లక్షా 23 వరకు ఉంది. ఫ్యూచర్స్ మార్కెట్, అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం మరియు వెండిపై పన్ను లేదా సుంకం లేదు. అయితే, సుంకాలు, పన్నులు బులియన్ మార్కెట్‌లో చేర్చనందున ధరల్లో తేడా ఉండవచ్చు.బంగారం ధర ఎందుకు తగ్గింది?ధంతేరస్, దీపావళి వంటి పండుగల సమయంలో బంగారం, వెండి డిమాండ్ తగ్గింది. కొనుగోలుదారులు పెట్టుబడులు ఉపసంహరించుకోవడం బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపింది. లాభాల స్వీకరణ కూడా అమ్మకాలు పెరగడానికి దారితీసింది. రిలేటివ్ స్ట్రెంత్ ఇండెక్స్ (%=ూ×%) వంటి సాంకేతిక సూచికల ప్రకారం.. ట్రెండ్ ఫాలోవర్లు, డీలర్లు పెద్ద మొత్తంలో బంగారం, వెండిని విక్రయించడం ద్వారా డబ్బు సంపాదించారు. ఫలితంగా, రెండు లోహాల ధరలు పడిపోయాయి. భౌగోళిక రాజకీయ పరిణామాలు సడలించాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కాకుండా, ప్రపంచంలో శాంతి నెలకొని ఉంది. ఇది బంగారం డిమాండ్‌ను ప్రభావితం చేసింది. బంగారంలో పెట్టుబడి సురక్షితమైనదిగా పరిగణిస్తారు. ఆర్థిక సంక్షోభాల సమయంలో బంగారం విలువ పెరుగుతోంది.ఇది కూడా చదవండి: : మళ్లీ అదే జోరు.. తెలుగు రాష్ట్రాల్లో తులం బంగారం ధర ఎంతంటే..ఈ సంవత్సరం ధరలు ఎంత పెరిగాయి?ఈ సంవత్సరం ఇప్పటివరకు బంగారం ధర రూ.43,091 పెరిగింది. డిసెంబర్ 31, 2024న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.76,162గా ఉంది. అక్టోబర్ 31 నాటికి 10 గ్రాములకు రూ.1,23,000 వరకు చేరింది. వెండి ధర రూ.59,583 పెరిగింది. డిసెంబర్ 31, 2024న ఒక కిలో వెండి ధర రూ.86,017గా ఉంది. ఇప్పుడు ఈ ధర కిలోకు రూ.1,50,000 వరకు ఉంది. ఇక గత 13 రోజుల్లో అంటే అక్టోబర్ 31 వరకరు వెండి 25 వేలకు పైగా, బంగారం రూ.10,246 తగ్గాయి. కేవలం 13 రోజుల్లోనే భారీగా తగ్గిన బంగారం ధర.. వెండి ఎంత తగ్గిందో తెలుసా?ప్రస్తుతం బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. ఇటీవల భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా దిగి వస్తున్నాయి. అయితే గత 13 రోజులుగా ధరలను పరిశీలిస్తే భారీగా తగ్గుముఖం పడుతున్నాయి.. కేవలం 13 రోజుల్లోనే భారీగా తగ్గిన బంగారం ధర.. వెండి ఎంత తగ్గిందో తెలుసా?బంగారం, వెండి ధరల పెరుగుదల వినియోగదారులకు పెద్ద షాక్ ఇస్తోంది. అయితే ప్రస్తుతం దిగి వస్తోంది. నిన్నటితో పోలిస్తే తులం బంగారంపై రూ.280 తగ్గుముఖం పట్టింది. గతంలో తులం బంగారం ధర రూ.1 లక్ష 32 వేలు దాటింది. ఇక వెండి ధర కిలోకు రెండు లక్షల చేరువులోకి వెళ్లింది. ప్రస్తుతం ఇది కూడా భారీగానే దిగి వస్తోంది. కానీ గత 13 రోజుల్లో రెండు లోహాలలో గరిష్ట తగ్గుదల నమోదైంది. ఈరోజు ఉదయం సెషన్‌లో గుడ్‌రిటర్న్స్ ప్రకారం.. వెండి ధర రూ. 1 లక్ష 52 వేల, బంగారం ధర 10 గ్రాములకు రూ. 1 లక్ష 23 వేల వరకు ఉంది. గత 13 రోజుల్లో, వెండి 25 వేలకు పైగా, బంగారం రూ. 10 వేల వరకు తగ్గివందిఇది కూడా చదవండి: %హాఎ్త్రశీశీ ఎశీశ్రీఅఘఎం%: విద్యార్థులకు గుడ్‌న్యూస్.. నవంబర్ మొదటి వారంలో భారీగా సెలవులుఇక ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (%×దీజూ%) ప్రకారం, బంగారం, వెండి తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల అక్టోబర్ 31న, 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,19,620, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,09,570. 18 క్యారెట్ల బంగారం ఇప్పుడు రూ.89,710. ఉంది. నవంబర్ 1న తులం ధర రూ.1లక్షా 23 వరకు ఉంది. ఫ్యూచర్స్ మార్కెట్, అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం మరియు వెండిపై పన్ను లేదా సుంకం లేదు. అయితే, సుంకాలు, పన్నులు బులియన్ మార్కెట్‌లో చేర్చనందున ధరల్లో తేడా ఉండవచ్చు.బంగారం ధర ఎందుకు తగ్గింది?ధంతేరస్, దీపావళి వంటి పండుగల సమయంలో బంగారం, వెండి డిమాండ్ తగ్గింది. కొనుగోలుదారులు పెట్టుబడులు ఉపసంహరించుకోవడం బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపింది. లాభాల స్వీకరణ కూడా అమ్మకాలు పెరగడానికి దారితీసింది. రిలేటివ్ స్ట్రెంత్ ఇండెక్స్ (%=ూ×%) వంటి సాంకేతిక సూచికల ప్రకారం.. ట్రెండ్ ఫాలోవర్లు, డీలర్లు పెద్ద మొత్తంలో బంగారం, వెండిని విక్రయించడం ద్వారా డబ్బు సంపాదించారు. ఫలితంగా, రెండు లోహాల ధరలు పడిపోయాయి. ఈ సంవత్సరం ఇప్పటివరకు బంగారం ధర రూ.43,091 పెరిగింది. డిసెంబర్ 31, 2024న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.76,162గా ఉంది. అక్టోబర్ 31 నాటికి 10 గ్రాములకు రూ.1,23,000 వరకు చేరింది. వెండి ధర రూ.59,583 పెరిగింది. డిసెంబర్ 31, 2024న ఒక కిలో వెండి ధర రూ.86,017గా ఉంది. ఇప్పుడు ఈ ధర కిలోకు రూ.1,50,000 వరకు ఉంది. ఇక గత 13 రోజుల్లో అంటే అక్టోబర్ 31 వరకరు వెండి 25 వేలకు పైగా, బంగారం రూ.10,246 తగ్గాయి.

# కారు టైర్ల స్పీడ్ లిమిట్ మీకు తెలుసా? ఇవి తెలుసుకోకపోతే ఇన్సూరెన్స్ రాదు!

%ఝుతీ ుఎతీవ రాజూవవస ాఱఎఱ్%: కార్ టైర్ల స్పీడ్ లిమిట్‌ను తెలుసుకోవడం చాలా ముఖ్యం. తప్పు టైర్లను వాడితే ప్రమాదాలు మాత్రమే కాకుండా, ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు తిరస్కరించబడతాయి. టైర్ కోడ్‌లోని చివరి ఆల్ఫాబెటిక్ లెటర్ స్పీడ్ రేటింగ్‌ను సూచిస్తుంది. టైర్లను మార్చేటప్పుడు సరైన స్పీడ్ లిమిట్ ఉన్న టైర్లను ఎంచుకుని, ఇన్సూరెన్స్ రక్షణను నిర్ధారించుకోండి. కార్ టైర్ల స్పీడ్ లిమిట్‌ను తెలుసుకోవడం చాలా ముఖ్యం. తప్పు టైర్లను వాడితే ప్రమాదాలు మాత్రమే కాకుండా, ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు తిరస్కరించబడతాయి. టైర్ కోడ్‌లోని చివరి ఆల్ఫాబెటిక్ లెటర్ స్పీడ్ రేటింగ్‌ను సూచిస్తుంది. టైర్లను మార్చేటప్పుడు సరైన స్పీడ్ లిమిట్ ఉన్న టైర్లను ఎంచుకుని, ఇన్సూరెన్స్ రక్షణను నిర్ధారించుకోండి. కారు కొనుగోలు చేసేటప్పుడు ఇంజన్, డిజైన్, ఫీచర్‌లపై దృష్టి పెడతాము. కానీ టైర్ల గురించి పెద్దగా ఆలోచించము. కానీ టైర్లకు కూడా స్పీడ్ లిమిట్స్ ఉంటాయని చాలామందికి తెలియదు. ప్రతి టైర్‌పై ఒక కోడ్ ఉంటుంది. అందులోని చివరి ఆల్ఫాబెటిక్ లెటర్ టైర్ స్పీడ్ రేటింగ్‌ను సూచిస్తుంది. ఉదాహరణకు, ఎల్ అంటే గంటకు 120 కిలోమీటర్లు. ఈ స్పీడ్ లిమిట్‌ను మించితే ప్రమాదాలకు దారితీస్తుంది.ఇది కూడా చదవండి: వినియోగదారురులకు శుభవార్త.. తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర!ఇవి కూడా చదవండిమీ పేరుపై పోలీసులు చలాన్‌ను జారీ చేశారా..? ఇలా రద్దు చేసుకోండి!టైర్లను మార్చేటప్పుడు మెకానిక్స్ సలహాను గుడ్డిగా నమ్మకుండా మీ వాహనానికి సరిపోయే స్పీడ్ లిమిట్ ఉన్న టైర్‌ను ఎంచుకోవడం అవసరం. సరైన టైర్ల వాడకం వల్ల భద్రత, టైర్ల దీర్ఘకాల మన్నిక ఉంటాయి. అంతేకాకుండా తయారీదారు సిఫార్సు చేసిన స్పీడ్ రేటింగ్‌కు భిన్నమైన టైర్లను వాడితే, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు తిరస్కరించబడతాయి. అందువల్ల సరైన టైర్ స్పీడ్ రేటింగ్‌ను ఎంచుకోవడం మీ భద్రతకు, ఇన్సూరెన్స్ కవరేజీకి అత్యవసరం.ఇది కూడా చదవండి: %దీబంఱఅవంం ×ఎమ్ఝ%: కోటీశ్వరులు కావాలనుకుంటే ఈ మొక్కలను నాటండి.. ఎకరాకు కోటి రూపాయలు!కారు కొనుగోలు చేసేటప్పుడు ఇంజన్ సామర్థ్యం, డిజైన్ సౌందర్యం, అత్యాధునిక ఫీచర్ల గురించి విస్తృతంగా పరిశీలిస్తుంటాము. అయితే, కారుకు అత్యంత కీలకమైన భాగాలలో ఒకటైన టైర్ల గురించి మాత్రం మనం పెద్దగా శ్రద్ధ చూపము. కానీ టైర్లకు కూడా నిర్దిష్ట స్పీడ్ లిమిట్స్ ఉంటాయని, ఈ విషయం తెలియకపోతే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని చాలామందికి అవగాహన ఉండదు. ప్రతి టైర్‌కు ఒక ప్రత్యేకమైన కోడ్ ఉంటుంది. ఈ కోడ్‌లోని చివరి ఆల్ఫాబెటిక్ లెటర్ ఆ టైర్ గరిష్ట స్పీడ్ రేటింగ్‌ను సూచిస్తుంది. ఉదాహరణకు ఒక టైర్‌పై ఎల్ అనే అక్షరం ఉంటే, ఆ టైర్ గంటకు 120 కిలోమీటర్ల వేగాన్ని తట్టుకోగలదని అర్థం. అలాగే, డబ్ల్యూ వంటి ఇతర అక్షరాలకు కూడా నిర్దిష్టమైన స్పీడ్



పరిమితులు ఉంటాయి. ఈ స్పీడ్ లిమిట్‌ను మించి వేగంగా ప్రయాణిస్తే టైర్లకు తీవ్ర నష్టం వాటిల్లి, అకస్మాత్తుగా టైర్ పగిలి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది. అందుకే ఈ సమాచారాన్ని తెలుసుకోవడం వాహనదారులకు అత్యంత ముఖ్యం.ఇది కూడా చదవండి: %ూా× ఋఅస్త్రవతీం%: ఎట్టి పరిస్థితుల్లో %ూా×%ని ఈ 5 విషయాలు అస్సలు అడగకండి.. వెరీ డేంజర్..!చాలాసార్లు టైర్లు మార్చేటప్పుడు, మెకానిక్‌లు సూచించిన టైర్లను మనం గుడ్డిగా అమర్చుకుంటాము. అయితే, టైర్ రీప్లేస్‌మెంట్ సమయంలో, మెకానిక్ సూచించిన టైర్ మీ వాహనానికి నిజంగా సరిపోతుందా లేదా అని కోడ్ ద్వారా క్రాస్-చెక్ చేసుకోవడం తప్పనిసరి. ఆ టైర్ స్పీడ్ లిమిట్ ఎంత? అది మీ వాహన అవసరాలకు అనుగుణంగా ఉందా అని నిర్ధారించుకోవాలి. ఈ కోణంలో పరిశీలిస్తే మీ వాహనానికి ఏ స్పీడ్ లిమిట్ ఉన్న టైర్ సరిపోతుందో మీకు స్పష్టంగా అర్థమవుతుంది.ఇది కూడా చదవండి:: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. వారికి రూ.5 లక్షలు సరైన స్పీడ్ లిమిట్ ఉన్న టైర్లను ఉపయోగించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ముందుగా ఇది మీ ప్రయాణ భద్రతను గణనీయంగా పెంచుతుంది. రెండవది, టైర్లు మంచి కండిషన్‌లో ఉండి. ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి. మూడవది అత్యంత ముఖ్యమైనది. తయారీదారు డిజైన్ చేసినప్పుడు నిర్ణయించిన స్పీడ్ గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా లేని టైర్లను మీరు ఉపయోగిస్తే, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ క్లెయిమ్ తిరస్కరించబడుతుంది. ఇన్సూరెన్స్ కంపెనీలు ఇలాంటి క్లెయిమ్‌లను ఆమోదించవు. అందువల్ల మీ వాహనానికి సరిపోయే సరైన స్పీడ్ రేటింగ్ ఉన్న టైర్లను మాత్రమే ఉపయోగించడం మీ భద్రతకు, ఆర్థిక రక్షణకు అత్యవసరం. ఈ విషయాలను విస్మరిస్తే ఇన్సూరెన్స్ ప్రయోజనాలు పొందలేరని గుర్తుంచుకోవాలి.కారు టైర్ల స్పీడ్ లిమిట్ మీకు తెలుసా? ఇవి తెలుసుకోకపోతే ఇన్సూరెన్స్ రాదు!కార్ టైర్ల స్పీడ్ లిమిట్‌ను తెలుసుకోవడం చాలా ముఖ్యం. తప్పు టైర్లను వాడితే ప్రమాదాలు మాత్రమే కాకుండా, ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు తిరస్కరించబడతాయి. టైర్ కోడ్‌లోని చివరి ఆల్ఫాబెటిక్ లెటర్ స్పీడ్ రేటింగ్‌ను సూచిస్తుంది. టైర్లను మార్చేటప్పుడు సరైన స్పీడ్ లిమిట్ ఉన్న టైర్లను ఎంచుకుని, ఇన్సూరెన్స్ రక్షణను నిర్ధారించుకోండి.కార్ టైర్ల స్పీడ్ లిమిట్‌ను తెలుసుకోవడం చాలా ముఖ్యం. తప్పు టైర్లను వాడితే ప్రమాదాలు మాత్రమే కాకుండా, ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు తిరస్కరించబడతాయి. టైర్ కోడ్‌లోని చివరి ఆల్ఫాబెటిక్ లెటర్ స్పీడ్ రేటింగ్‌ను సూచిస్తుంది. టైర్లను మార్చేటప్పుడు సరైన స్పీడ్ లిమిట్ ఉన్న టైర్లను ఎంచుకుని, ఇన్సూరెన్స్ రక్షణను నిర్ధారించుకోండి. కారు కొనుగోలు చేసేటప్పుడు ఇంజన్, డిజైన్, ఫీచర్‌లపై దృష్టి పెడతాము. కానీ టైర్ల గురించి పెద్దగా ఆలోచించము. కానీ టైర్లకు కూడా స్పీడ్ లిమిట్స్ ఉంటాయని చాలామందికి తెలియదు. ప్రతి టైర్‌పై ఒక కోడ్ ఉంటుంది. అందులోని చివరి ఆల్ఫాబెటిక్ లెటర్ టైర్ స్పీడ్ రేటింగ్‌ను సూచిస్తుంది. ఉదాహరణకు, ఎల్ అంటే గంటకు 120 కిలోమీటర్లు. ఈ స్పీడ్ లిమిట్‌ను మించితే ప్రమాదాలకు దారితీస్తుంది.ఇది కూడా చదవండి: %ూ్రా+ +ఘం ్రాతీఅఎవ%: వినియోగదారురులకు శుభవార్త.. తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర!టైర్లను మార్చేటప్పుడు మెకానిక్స్ సలహాను గుడ్డిగా నమ్మకుండా మీ వాహనానికి సరిపోయే స్పీడ్ లిమిట్ ఉన్న టైర్‌ను ఎంచుకోవడం అవసరం. సరైన టైర్ల వాడకం వల్ల భద్రత, టైర్ల దీర్ఘకాల మన్నిక ఉంటాయి. అంతేకాకుండా తయారీదారు సిఫార్సు చేసిన స్పీడ్ రేటింగ్‌కు భిన్నమైన టైర్లను వాడితే, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు తిరస్కరించబడతాయి. అందువల్ల సరైన టైర్ స్పీడ్ రేటింగ్‌ను ఎంచుకోవడం మీ భద్రతకు, ఇన్సూరెన్స్ కవరేజీకి అత్యవసరం. ఇది కూడా చదవండి: %దీబంఱఅవంం ×ఎమ్ఝ%: కోటీశ్వరులు కావాలనుకుంటే ఈ మొక్కలను నాటండి.. ఎకరాకు కోటి రూపాయలు!కారు కొనుగోలు చేసేటప్పుడు ఇంజన్ సామర్థ్యం, డిజైన్ సౌందర్యం, అత్యాధునిక ఫీచర్ల గురించి విస్తృతంగా పరిశీలిస్తుంటాము.

అయితే, కారుకు అత్యంత కీలకమైన భాగాలలో ఒకటైన టైర్ల గురించి మాత్రం మనం పెద్దగా శ్రద్ధ చూపము. కానీ టైర్లకు కూడా నిర్దిష్ట స్పీడ్ లిమిట్స్ ఉంటాయని, ఈ విషయం తెలియకపోతే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని చాలామందికి అవగాహన ఉండదు. ప్రతి టైర్‌కు ఒక ప్రత్యేకమైన కోడ్ ఉంటుంది. ఈ కోడ్‌లోని చివరి ఆల్ఫాబెటిక్ లెటర్ ఆ టైర్ గరిష్ట స్పీడ్ రేటింగ్‌ను సూచిస్తుంది. ఉదాహరణకు ఒక టైర్‌పై ఎల్ అనే అక్షరం ఉంటే, ఆ టైర్ గంటకు 120 కిలోమీటర్ల వేగాన్ని తట్టుకోగలదని అర్థం. అలాగే, డబ్ల్యూ వంటి ఇతర అక్షరాలకు కూడా నిర్దిష్టమైన స్పీడ్ పరిమితులు ఉంటాయి. ఈ స్పీడ్ లిమిట్‌ను మించి వేగంగా ప్రయాణిస్తే టైర్లకు తీవ్ర నష్టం వాటిల్లి, అకస్మాత్తుగా టైర్ పగిలి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది. అందుకే ఈ సమాచారాన్ని తెలుసుకోవడం వాహనదారులకు అత్యంత ముఖ్యం. ఇది కూడా చదవండి: : ఎట్టి పరిస్థితుల్లో ని ఈ 5 విషయాలు అస్సలు అడగకండి..

# పలుకుల తల్లికి.. పదాల పల్లకి



సంగీత సాహిత్యాలు సరస్వతీ స్తనద్వయమని అలంకారికుల మాట. కానీ సి.నారాయణరెడ్డికి అవి రెండు కళ్లు. రెండిటిపైనా ఆయనకు అపారమైన ప్రేమ, ఆసక్తి. ఆయన కవిత్వం,సినీ గీతాలను పరిశీలిస్తే ఈ విషయం తెలుస్తుంది. 'కర్పూర వసంతరాయలు', 'నాగార్జున సాగరం'

కావ్యాల సాహితీమూలాలు, ఆధునిక తెలుగు సాహిత్యంలో వాటి స్థానం తెలిసిందే.అద్భుతమైన గాన యోగ్యత కలిగిన కవ్వాలీలను

ముట్టుకుంటే 'సంగీత సాహిత్య' సమాహార శైలి అనుభూతిలోకి వస్తుంది.సినిమాల్లోనూ ఈ కోవలో అనేక గీతాలు రాశారు సినారె. వాటిలో

'స్వాతి కిరణం' (1992) కోసం ఆయన రాసిన 'సంగీత సాహిత్య సమలంకృతే' గీతాన్ని మనసారా స్మరించుకుందాం.

కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన 'స్వాతి కిరణం' సినిమా పూర్తిగా సంగీతం, కళాకారులు, వారి నేపథ్యాలు, మనస్తత్వాలు ఇతివృత్తంగా తెరకెక్కింది. ఈ సినిమా కోసం సినారె మూడు గీతాలను రాశారు. 'శృతి నీవు.. గతి నీవు, ఈ నా కృతి నీవు భారతీ', 'సంగీత సాహిత్య సమలంకృతే', 'ప్రణతి ప్రణతి ప్రణతి.. ప్రణవనాద జగతికి'.. ఈ మూడు పాటలూ వేటికవే మేటి గీతాలు. సంగీత సాహిత్య కేతనాలు. భారతీయ ఆధ్యాత్మిక సంపదకు నిదర్శనాలు.

**పల్లవిజి**

సంగీత సాహిత్య సమలంకృతే
స్వరరాగ పదయోగ సమభూషితే
హే భారతీ.. మనసా స్మరామి
శ్రీ భారతీ.. శిరసా నమామి

**చరణం 1**

వేద వేదాంత వనవాసినీ.. పూర్ణ శశిహాసినీ
నాదనాదాంత పరివేషిణీ.. ఆత్మ సంభాషిణీ ?2
వ్యాసవాల్మీకి వాగ్దాయినీ ?2?
జ్ఞానవల్లీ సముల్లాసినీ%ూ

**చరణం 2**

బ్రహ్మరసనాగ్ర సంచారిణీ.. భవ్య ఫలకారిణీ
నిత్య చైతన్య నిజరూపిణీ.. సత్య సందీపినీ ?2
సకల సుకళా సమున్మేషిణీ ?2?
సర్వరసభావ సంజీవినీ%సంగీత సాహిత్య సమలంకృతే
స్వరరాగ పదయోగ సమభూషితే

సినారె బహుభాషా కోవిధులు, తెలుగు, ఉర్దూ, ఆంగ్లంతో పాటు సంస్కృత భాషలోనూ పాండిత్యం ఆయన సొంతం. 'స్వాతి కిరణం'లోని సింహభాగం పాటలు సంస్కృత సమాసభరితమై వినిపిస్తాయి. ఈ సినిమా కథావస్తువు గురుశిష్య సంబంధం. గురువు శాస్త్రీయ సంగీతజ్ఞుడు. తన శిష్యుడి అసమాన ప్రతిభను మెచ్చుకుని, ముగ్ధుడు కాకపోగా.. అసూయాపరుడై ఆ చిరంజీవి మరణానికి కారణం అవుతాడు. చివరికి పశ్చాత్తాపం చెందుతాడు. ఇక 'సంగీత సాహిత్య సమలంకృతే' విషయానికి వస్తే గురువు తాళపత్రాల్లో ఉన్న ఒక ప్రాచీన కృతిని స్వరపరుస్తున్న సన్నివేశం కోసం ఈ గీతాన్ని కూర్చగా. దీనిని ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం గానం చేశారు. కె.వి. మహదేవన్ 'ఖరహర ప్రియ' రాగంలో దీనిని స్వరపరిచారు. ఈ గీతాన్ని పరిశీలిస్తే వాగ్దేవి, వాగ్దాయినీ అయిన సరస్వతీ దేవిని స్తుతిస్తూ చెప్పిన స్తోత్రంలాగా కనిపిస్తుంది. భారతీయుల ప్రకారం సరస్వతీ దేవి సంగీత సాహిత్యాలకు అధిదేవత. అందుకే 'సంగీత సాహిత్య సమలంకృతే' అంటూ తన కృతిని ప్రారంభించారు కవి. అటు సంగీత పరంగా, ఇటు సాహిత్య పరంగా సమానమైన వర్ణనలతో ఈ గీతంలోని చరణాలను కూర్చారు. పల్లవి మొదలుకుని ప్రతి చరణంలో అది కనిపిస్తుంది. కథ పరంగా సినిమాలో అనంతరామశర్మ (మమ్ముట్టి) ఒక ప్రాచీన కృతిని స్వరపరచాల్సి వస్తుంది. అందుకే సినారె సంస్కృత పదాలతో ఈ పాటను రాశారు. స్వరరాగ పదయోగ సమభూషిత అయిన వాగ్దేవిని 'హే భారతి మనసా స్మరామి/ శ్రీ భారతి శిరసా నమామి' అంటూ వాగ్దేవిని సంగీతాధిదేవతగా స్తుతిస్తూనే, వెంటనే 'వేద వేదాంత వనవాసినీ' అంటూ సాహిత్య పరంగా కీర్తిస్తారు. వేదాలు.. భారతీయ సాహిత్య సంస్కృతులకు తొలి ఆనవాళ్లు, భారతీయ జీవన మూలాలకు పతాకలు! ఆ తర్వాతి పంక్తుల్లో 'నాద నాదాంత పరివేషిణీ' అంటూ సంగీతాత్మకం చేస్తారు. వేదాంత పదానికి సరితూగేట్టు నాదాంతం అనే ప్రయోగం చేశారు సినారె. 'బ్రహ్మరసనాగ్ర సంచారిణీ భవ్యఫలకారిణీ/ నిత్య చైతన్య నిజరూపిణీ సత్య సందీపినీ' అన్న చరణంలో సరస్వతీ దేవి బ్రహ్మ నాలుకపైన నివసిస్తుందని అన్నదానిని ప్రతీకగా చెబుతారు కవి. భవ్యఫలం అనేది కైవల్య పదం అని కవి భావన. ముగింపులో 'సకల సుకళా సమున్మేషిణీ / సర్వరసభావ సంజీవినీ%ూ%' అంటూ వాగ్దేవిని సకల కళా సమున్మేషిణిగా వర్ణిస్తారు కవి. ఆహా! చదువుల తల్లికి ఇంతటి గొప్ప కృతి చదివించిన సినారె పుంభావ సరస్వతే అనిపిస్తారు.

# వర్క్ స్పేస్‌లో వర్త్‌ఫుల్‌గా..




కంప్యూటర్, ల్యాపీ లేకుండా ఒక్కరోజు గడవడం అసాధ్యం. ఐటీ జాబ్ చేసే ఉద్యోగి.. డిగ్రీ చదివే విద్యార్థి.. స్టార్టప్ నడిపే యువ ఆంత్రప్రెన్యూర్.. ఎవరైనా కావచ్చు. గంటలు గంటలు వాటిపైనే పని. ఈ క్రమంలో చాలామంది గమనించరు గానీ.. శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. మౌస్ ఎక్కువగా వాడటం వల్ల మణికట్టు దగ్గర నల్లగా కాయ కాసేస్తుంది. మోచేయి గుంజడం.. నడుం నొప్పి.. మెడ లాగడం.. కాళ్ల తిమ్మిర్లు ఇలా పలు రకాల సమస్యలు వస్తుంటాయి. వాటిని గమనించకపోతే, పెద్ద అనారోగ్య సమస్యలకు దారి తీయొచ్చు.అందుకే స్మార్ట్‌గా పని చేయాలి. అందుకే ఈ స్మార్ట్ గ్యాడ్జెట్‌లు. వీటిని వాడితే పని ప్రశాంతంగా సాగిపోతుంది! ప్రయత్నించి చూడండి.

**మోచేతికి మంచి సపోర్ట్**

చేయి లాగడం.. భుజం నొప్పి సమస్యలకు ఆర్మ్ రెస్ట్ ప్యాడ్‌ను వాడొచ్చు. ఇది చేతికి, భుజానికి మంచి సపోర్ట్ ఇస్తుంది. దీన్ని టేబుల్, ఆఫీస్ డెస్క్‌కు సులభంగా అమర్చుకోవచ్చు. దీంట్లో ఉండే మెమరీ ఫోమ్ మెత్తగా ఉండి, మన చేతిమీద ఒత్తిడిని తగ్గిస్తుంది. దీంతో మెడ, చేతులు, భుజాల మీద ఎక్కువ స్ట్రెయిన్ పడదు. ఇది వాడేటప్పుడు చాలా సౌకర్యంగా అనిపిస్తుంది. ప్యాడ్‌ను 180 డిగ్రీల్లో ఎటైనా తిప్పుకోవచ్చు. కుడి, ఎడమ చేతులకు అనుకూలంగా దీన్ని మార్చుకోవచ్చు. ఐప్యాడ్‌లపై డ్రాయింగ్స్ వేసేవారికి కూడా చక్కగా ఉపయోగపడుతుంది. దీన్ని బ్యాగులో పెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ఎప్పుడైనా అవసరం లేకపోతే పక్కకు తిప్పి పెట్టుకోవచ్చు.

**ప్యాడ్ ధర రూ.999**
**దొరుకు చోటు: https://bit.ly/3VoXy8m**
**కాళ్ల తిమ్మిర్లకు చెక్**
**19**

ఇంటి నుంచి పని చేసేవారికి, ఆఫీసులో గంటల తరబడి కూర్చునే వారికి ఎర్గోనామిక్ ఫుట్‌రెస్ట్ చక్కని ఆప్షన్. వెన్ను, కాళ్లకు మంచి సపోర్ట్ ఇస్తుంది. కూర్చునే భంగిమ మెరుగుపడుతుంది. పాదాలు, కాళ్లు, వెన్నుకు సరైన సపోర్ట్ దొరుకుతుంది. కుర్చీలో కూర్చుని కాళ్లు దీనిపైన పెట్టుకోవచ్చు. ఈ ఫుట్‌రెస్ట్‌ను మనకు నచ్చిన విధంగా మార్చుకోవచ్చు. ఎత్తును ఆరు రకాలుగా అడ్జెస్ట్ చేసుకునే వీలుంది. సోఫా మీద కూర్చున్నప్పుడు కూడా చక్కగా వాడుకోవచ్చు. ఫుట్‌రెస్ట్ మధ్యలో ఉన్న 'మసాజ్ రోలర్స్' తో పాదాలను మసాజ్ చేసుకోవచ్చు కూడా. స్టాండ్ కింద ఉన్న యాంటి స్లిప్ ప్యాడ్స్.. ఫుట్‌రెస్ట్ జారకుండా పట్టుకుంటాయి. సైజు చిన్నగా ఉండటంతో ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు.

**ఫుట్‌రెస్ట్ ధర రూ.1549**
**దొరుకు చోటు: https://bit.ly/4p7aCNw**
**మణికట్టు పట్టు తప్పకుండా!**
**20**

కంప్యూటర్, ల్యాప్‌టాప్.. దేనిపై పని చేస్తున్నా మౌస్ వాడకం అనివార్యం. ఈ క్రమంలో చేతి మణికట్టు నొప్పి, కీళ్ల సమస్యలు మామూలే. ఈ ఇబ్బంది నుంచి బయటపడేందుకు రిస్ట్ రెస్ట్ ప్యాడ్స్‌ను వాడొచ్చు. ఈ జెల్ మెమొరీ ఫోమ్ ప్యాడ్స్ ఎలాంటి నొప్పి లేకుండా ఎక్కువసేపు పనిచేసేందుకు ఉపయోగపడతాయి. ఇవి చేతికి చక్కని సపోర్ట్ ఇస్తాయి. టైప్ చేసేటప్పుడు, మౌస్ వాడేటప్పుడు చేతిని ఒకే పొజిషన్‌లో ఉంచుతాయి. దీంతో కీళ్లపై ఎక్కువ ఒత్తిడి పడదు.

# ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం




దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని అన్నారు విద్యావేత్త కొఠారి. ఆయన చెప్పినట్టు దేశ భవిష్యత్తు బాగుండాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి. కానీ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కూడా అందడం లేదు. ముఖ్యంగా విద్యార్థినులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుండటం శోచనీయం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో టాయిలెట్స్ కొరత ప్రధానమైనది. ఇటీవల విడుదలైన యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడైస్) 2024-2025 నివేదిక కూడా ఇదే విషయాన్ని నొక్కిచెప్పింది. ఈ సమస్య విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, వారి విద్యాభ్యాసంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నది. యూడైస్ నివేదిక ప్రకారం.. తెలంగాణలో మొత్తం 29,421 కో-ఎడ్యుకేషన్ పాఠశాలలున్నాయి. ఇందులో దాదాపు 1,752 పాఠశాలల్లో బాలికలకు టాయిలెట్స్ లేకపోవడం మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. 1,100 పాఠశాలల్లో టాయిలెట్స్ ఉన్నప్పటికీ అవి నిరుపయోగంగా మారాయి. ఈ సమస్య బాలికలకే పరిమితం కాలేదు. బాలురు కూడా ఇదే దుస్థితిని ఎదుర్కొంటున్నారు. సుమారు 4,069 పాఠశాలల్లో బాలురకు టాయిలెట్స్ లేవు. 1,400 పాఠశాలల్లో ఉన్నప్పటికీ నిరుపయోగమే. ప్రభుత్వ పాఠశాలల పట్ల సర్కారు నిర్లక్ష్యాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. టాయిలెట్స్ లేకపోవడంతో చాలా మంది విద్యార్థినులు నీళ్లు తాగేందుకు జంకుతున్నారు. ఆరుబయట టాయిలెట్స్‌కు వెళ్లాల్సి వస్తుందనే భయంతో విద్యార్థినులు నీళ్లు తాగడం మానేస్తున్నారు. దీని వల్ల విద్యార్థినులు డీహైడ్రేషన్, మూత్ర సంబంధిత సమస్యల బారినపడుతున్నారు. ముఖ్యంగా బాలికలు యుక్త వయసులో ఉన్నప్పుడు వ్యక్తిగత పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. సరైన టాయిలెట్స్ లేని కారణంగా వారు పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదు. రుతుస్రావ సమయంలో వారి కష్టాలు వర్ణనాతీతం. చాలామంది పాఠశాలలకు గైర్హాజరవుతున్నారు. ఇది వారి విద్యాభ్యాసానికి పెద్ద అడ్డంకిగా మారుతున్నది.

బాలికల డ్రాపౌట్స్‌కు ఇది కూడా ఒక కారణం. విద్యార్థినులే కాదు, ఉపాధ్యాయినులూ ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు భద్రత, భోజనం, ఆరోగ్యం కల్పించాలి. కానీ, ఇవేవీ రాష్ట్రంలో అమలు కావడం లేదని యూడైస్ నివేదికను చూస్తే అర్థమవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాల పిల్లలే ఎక్కువగా చదువుకుంటారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తే ఈ వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసినట్టే విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలకు బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే విద్యారంగం సమస్యలు పరిష్కారమైనట్టేనని భావిస్తున్న ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. విద్యారంగానికి బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించకపోవడమే ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడానికి ప్రధాన కారణం. తాము అధికారంలోకి వస్తే విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చాక 7.57 శాతం నిధులే కేటాయించి పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేసింది. విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలకు బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే విద్యారంగం సమస్యలు పరిష్కారమైనట్టేనని భావిస్తున్న ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించినప్పుడే విద్యారంగం సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమవుతాయి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల నాయకులతో చర్చలు జరిపినట్టే.. పాఠశాలలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలతోనూ ప్రభుత్వాలు చర్చలు జరపాలి. అప్పుడే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పాలకులకు తెలుస్తాయి. తద్వారా ఆ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. పాఠశాలల్లో టాయిలెట్స్ లేకపోవడం వల్ల విద్యార్థినుల ఆత్మగౌరవానికి భంగం కలుగుతున్నది. పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. టాయిలెట్స్ సమస్యను పరిష్కరించకపోతే, అది విద్యావ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడమంటే భవిష్యత్తు తరాల ఆరోగ్యంతో చెలగాటమాడటమే కాదు, విద్యను నిర్లక్ష్యం చేయడమే. పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి. విద్యార్థి సంఘాలతోపాటు విద్యావేత్తలు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

# తుంటికి తక్షణ రక్షణ.. శస్త్రచికిత్సలో అత్యాధునిక పద్ధతులు







**సర్జరీ తర్వాతి రోజే నడిచే వెసులుబాటు**

తుంటి ఎముకలుసాధారణంగా చాలా బలంగా ఉంటాయి. అంటే ఈ తుంటి ఎముకలు అంత సులువుగా దెబ్బతినవు. యుక్త వయసు వారిలో ఏదైనా పెద్ద ప్రమాదాల్లో గాయాలకు గురైనప్పుడు తప్ప తుంటి ఎముకలు విరగడం అన్నది జరగదు. నడుచుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడటం, మెట్లు దిగుతూ జారిపడిన సందర్భాల్లో సాధ్యమైనంత వరకు తుంటి విరగదు. కానీ, వయసు పైబడిన వారిలో అంటే 60-70 ఏండ్లు దాటిన వారి పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటుంది. అలా నడుస్తూ కిందపడినా తుంటి ఎముక విరిగే ప్రమాదం ఉంటుంది. దీనికి కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనం కావడమే పెద్ద వయసులో తుంటి ఎముక దెబ్బతింటే వాళ్లు కూర్చున్న చోటు నుంచి, పడుకున్న చోటు నుంచి పైకి లేవలేరు. నడవ లేరు కూడా! తుంటి ఎముక విరిగిన వారికి సరైన చికిత్స అందించకపోతే వాళ్లు మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల శరీరంలో కదలికలు లేకపోవడంతో కొత్త రోగాలు పలకరిస్తాయి. అయితే ఇలాంటి రోగులకు గతంలో చికిత్స చేయాలంటే కూడా వయసు కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. వాటిని అధిగమించి చికిత్స అందించేలోపు రోగులు ప్రాణాపాయస్థితిలోకి వెళ్లే పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు అలాంటి సమస్యలను అధిగమించేందుకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని చెబుతున్నారు ఆర్థో వైద్య నిపుణులు. సర్జరీ జరిగిన మరుసటి రోజే రోగి లేచి స్వతహాగా నడవవచ్చంటున్నారు. తుంటి ఎముక శస్త్ర చికిత్సలో వచ్చిన అత్యాధునిక వైద్య పద్ధతులు ఏమిటి? వాటి వల్ల రోగికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం. యుక్తవయసు వారిలో కంటే 60-70 ఏండ్లు దాటిన వృద్ధుల్లో ఎముకలు చాలా బలహీనంగా ఉంటాయి. దీనికి ప్రధాన కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోతూ ఉంటుంది. ఇలా ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోవడాన్నే వైద్య పరిభాషలో 'ఆస్టియోపొరోసిస్' అంటారు. దీనివల్ల వృద్ధులు నడుస్తూ కిందపడిపోయినా లేక తేలికపాటి గాయాలైనా కూడా వారిలో ఎముకలు విరిగిపోయే ప్రమాదం ఎక్కువ. ముఖ్యంగా వృద్ధులు నడుస్తూ కాలు జారి కింద పడటం, లేదా తట్టు తగిలి పడటం, బాత్రూమ్‌లో జారి పడటం లాంటివి జరిగినప్పుడు వారిలో తుంటి ఎముక విరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

01

**ప్రాణాల మీదికి..**

సాధారణంగా తుంటి విరిగిన రోగులు మంచానికే పరిమితమవుతారు. సకాలంలో శస్త్రచికిత్స చేయకపోతే వారు లేచి నడవలేరు, కూర్చోలేరు. దీంతో శరీరంలో కదలికలు లేక, మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల బెడ్‌సోర్స్ వచ్చి, రోగి మరింత బలహీనమవుతాడు. శరీరంలో కదలికలు లేకపోవడంతో జీవక్రియలు నిలిచిపోయి గుండె, కాలేయం, ఊపిరితిత్తులు లాంటి ప్రధాన అవయవాల పనితీరు మందగించి రోగి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది.

**అన్నీ కలిసొస్తేనే..**

తుంటి ఎముక విరిగినప్పుడు గతంలో జరిపే శస్త్రచికిత్సల్లో ఇంప్లాంట్స్‌ను వేసి ఎముకలను అతికించేవారు. అయితే వయసు కారణంగా రోగి ఎముకలు బలహీనంగా ఉండటం వల్ల తుంటి ఎముక డొల్లగా మారి, ఇంప్లాంట్‌కు వేసిన స్క్రూలు ఊడిపోవడం, ఎముక మళ్లీ విరిగిపోవడం జరిగి శస్త్రచికిత్సలు విఫలమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. అంతే కాకుండా రోగికి శస్త్రచికిత్స చేయాలంటే అందుకు సంబంధించిన కొన్ని ప్రాథమిక వైద్యపరీక్షలు చేయాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా గుండె పరీక్ష, బీపీ, షుగర్, కాలేయం, కిడ్నీ తదితర అవయవాల పనితీరుకు సంబంధించిన పరీక్షలు చేయాల్సి ఉంటుంది. అయితే వృద్ధుల్లో చాలామందికి కొన్ని అనారోగ్య సమస్యలు ఉండటం వల్ల%ూ% ముందుగా వాటికి చికిత్స చేయాల్సి వచ్చేది. అన్నీ కుదురుకున్న తరువాతే తుంటికి శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చేది. దీంతో పుణ్యకాలం కాస్తా గడిచి.. రోగి ఆరోగ్యం మరింత దెబ్బతినేది. కొన్ని సందర్భాల్లో శస్త్ర చికిత్స చేసేలోపే రోగి మృత్యువాతపడేవాడు. వీటన్నింటినీ అధిగమించడానికి హిప్ ఫ్రాక్చర్ సర్జరీల్లో అత్యాధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి.

**ఆధునిక చికిత్సా పద్ధతులు**

తుంటి ఎముక విరిగిన రోగులకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. అందులో ముఖ్యంగా 5 విధానాలు ఉన్నాయి. 1. టైమ్ టు థియేటర్ 2. కాంప్రహెన్సివ్ ఆర్థో జరియాట్రిక్ కేర్ 3. అనస్తీషియా అండ్ పెయిన్ మేనేజ్‌మెంట్ 4. అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్ 5. అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్

**టైమ్ టు థియేటర్**

తుంటి ఎముక విరిగిన రోగికి నిర్ణీత సమయంలో చికిత్స అందించాలి. అంటే 48 గంటల్లో శస్త్రచికిత్స చేయాలి. ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన ఆధునిక పద్ధతిలో రోగికి వేరే ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, వాటికి చికిత్స అందిస్తూనే మరో పక్క తుంటికి శస్త్రచికిత్స చేస్తారు. ఇలా చేయడం వల్ల రోగికి వైకల్యంతోపాటు ప్రాణాపాయం తగ్గినట్లు పలు అధ్యయనాల్లో వెల్లడైంది. కాంప్రహెన్సివ్ ఆర్థో జరియాట్రిక్ కేర్ : వయసు పైబడిన వారిలో ఏదో ఒక అనారోగ్య సమస్య ఉండటం సర్వసాధారణం. అందుకని ఆధునిక పద్ధతిలో జరియాట్రిషన్ పర్యవేక్షణలో శస్త్రచికిత్సకు ముందు, సర్జరీ సమయంలో, ఆ తరువాత కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వయసురీత్యా ఉన్న అనారోగ్య సమస్యలకు చికిత్స అందించడం జరుగుతుంది. అనస్తీషియా, పెయిన్ మేనేజ్‌మెంట్ : తుంటి విరిగిన రోగులకు తీవ్రమైన నొప్పి ఉంటుంది. రోగులు అటూ, ఇటూ కదల్లేని పరిస్థితి. దీనివల్ల అప్పటికే ఉన్న గుండె సమస్యలు లేదా కిడ్నీ, కాలేయ సమస్యలు వంటివి మరింత తీవ్రమవుతాయి. అందుకని పెయిన్ రిలీవింగ్ పద్ధతులైన ఫేసియా, ఇలియకా బ్లాక్, రీజినల్ బ్లాక్ చికిత్స అందించడం జరుగుతుంది. దీనివల్ల రోగిలో నొప్పిని తగ్గించడంతో పాటు నొప్పి నివారణ కోసం అందించే మందుల డోస్‌ను తగ్గించడం జరుగుతుంది. ఇలా ఔషధాల డోస్ తగ్గించడంతో దుష్ప్రభావాలు కూడా తగ్గుతాయి.

**అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్**

తుంటి ఫ్రాక్చరైన రోగి మంచానికే పరిమితమవడం ఒకప్పటి మాట. ఇప్పుడు ఆ అవసరం లేదు. సర్జరీ జరిగిన రెండో రోజు నుంచే రోగి అటూ ఇటూ కదలడం, లేచి నిలబడటం, నడవటం లాంటివి చేయవచ్చు. ఫిజియోథెరపిస్టుల సహకారంతో రోగిని కచ్చితంగా నడిపించడమే ఈ అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్.

**సెకండరీ ప్రివెన్షన్**

తుంటి ఆపరేషన్ తరువాత రోగి బాగానే నడుస్తున్నాడు కదా అని నిర్లక్ష్యం చేస్తే రెండో వైపు తుంటి విరిగే అవకాశం ఉంటుంది. ఎందుకంటే వయసు వల్ల వచ్చే ఆస్టియోపొరాసిస్ వల్ల ఎముకలు బలహీనపడతాయి. అందుకని సర్జరీ తరువాత ఆస్టియోపొరాసిస్ చికిత్స తప్పనిసరి. దీని వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి.

**అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్**

అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్‌లో రెండు పద్ధతులు ఉన్నాయి. 1.ట్రామా సిమ్ 2. డ్యూయల్ మొబిలిటీ హిప్ రీప్లేస్‌మెంట్

1. ట్రామాసిమ్ పద్ధతి : సాధారణ పద్ధతిలో అయితే సర్జరీ చేసేటప్పుడు బలహీనమైన ఎముకను ఇంప్లాంట్ (రాడ్)తో బిగిస్తారు. అయితే సర్జరీ తరువాత రోగి నడిచేటప్పుడు ఈ ఇంప్లాంట్ కదలికకు గురై చికిత్స విఫలమయ్యే అవకాశాలు ఎక్కువ. అందుకని ట్రామాసిమ్ పద్ధతిలో ఎముకను ఇంప్లాంట్ కదలకుండా గట్టిగా పట్టుకునే విధంగా బోన్ సిమెంట్‌ను ఇంజక్ట్ చేస్తారు. దీని వల్ల ఎముక, ఇంప్లాంట్, సిమెంట్ కలిసి ఒక బలమైన నిర్మాణంగా మారుతుంది. ఫలితంగా శస్త్రచికిత్స జరిగిన రెండో రోజు నుంచే లేచి నడిచే విధంగా రోగి బరువును శస్త్రచికిత్స చేసిన ఎముక మోయగలుగుతుంది.

2. డ్యూయల్ మొబిలిటీ హిప్ రీప్లేస్‌మెంట్ : వృద్ధులు కిందపడి గాయాలైనప్పుడు కొన్ని సందర్భాలలో తుంటి ఎముక పూర్తిగా దెబ్బతింటుంది. అలాంటప్పుడు తుంటి మార్పిడి చేయాల్సి వస్తుంది. అయితే సాధారణంగా తుంటి మార్పిడి చేసినప్పుడు కృత్రిమ కీళ్లు తొలగిపోయే అవకాశం ఉంటుంది. అదే డ్యూయల్ మొబిలిటీ పద్ధతిలో అయితే ఇలా కృత్రిమ కీళ్లు తొలగిపోయే అవకాశాలు చాలా తక్కువ.



# ఆర్ఎస్వీ ఇన్‌ఫెక్షన్ అంటే..

పిల్లల పెంపకం మా అన్నయ్య పాపకు తొమ్మిది నెలలు. వారం రోజుల క్రితం బాగా దగ్గు, జలుబు, జ్వరం వచ్చింది. మూడు రోజుల తర్వాత ఎగపోత మొదలైంది. న్యుమోనియా అనుకొని హాస్పిటల్‌కి తీసుకెళ్లాం. వైద్యులు న్యుమోనియా కాదన్నారు. అయిదు రోజులు హాస్పిటల్‌లో ఉన్నాం. ఆర్ఎస్వీ ఇన్‌ఫెక్షన్ వల్ల ఇలా అవుతున్నదని చెప్పారు. అసలు ఆర్ఎస్వీ అంటే ఏమిటి? దానిని టీకాలతో నివారించలేమా? రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ (ఆర్ఎస్వీ) వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్‌ని 'బ్రాంకియోలైటిస్' అంటారు. ఇది ఏడాదిలోపు చిన్న పిల్లల్లో ఎక్కువగా వస్తుంది. పెద్దలకూ రావొచ్చు. కానీ, సాధారణ జలుబులాగా ఉంటుంది. వయసు ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఒకటి, రెండేళ్ల పిల్లల్లో దాదాపు పది రోజులు ఇన్‌ఫెక్షన్ ఉంటుంది. మూడు నాలుగు రోజుల తర్వాత దీని లక్షణాల తీవ్రత పెరుగుతుంది. దగ్గు, జలుబు, జ్వరంతో ఖంగు ఖంగుమని ఏకధాటిగా దగ్గుతుంటారు. కొంతమంది పిల్లల్లో ఆయాసం వస్తుంది. ఆక్సిజన్ లెవెల్ తగ్గుతుంది. మూడు నాలుగు రోజులు అలా ఉండి తగ్గుతుంది.

# కాంతారా చాప్టర్ 1లో ప్రభాస్ సర్ ప్రైజ్..?





రిషబ్ శెట్టి కాంతారా ప్రీక్వెల్ గా కాంతారా చాప్టర్ 1 వస్తుంది. ఈ సినిమాను భారీ బడ్జెట్ తో ఎంతో కష్టపడి రిషబ్ శెట్టి తెరకెక్కించారు. అక్టోబర్ 2 సరిగ్గా విజయదశమి రోజు ఈ సినిమా రిలీజ్ అవుతుంది. 3 ఏళ్ల క్రితం వచ్చిన కాంతారా సినిమాలో రిషబ్ శెట్టి తన నటనతో ఏకంగా బెస్ట్ యాక్టర్ గా నేషనల్ అవార్డ్ అందుకున్నాడు. ఐతే ఈ ప్రీక్వెల్ లో మరోసారి తన మార్క్ నటనతో అదరగొట్టేలా ఉన్నారు. సినిమాలో ప్రభాస్ క్యామియో.. కాంతారా చాప్టర్ 1 లో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుంది. సినిమా ప్రీక్వెల్ కథ కాంతారా కన్నా భారీగా ఉండబోతుంది. ఇప్పటికే సినిమా ట్రైలర్ బజ్ క్రియేట్ చేసింది. ఐతే రిషబ్ శెట్టి కాంతారా చాప్టర్ 1 లో ప్రభాస్ కూడా ఉంటాడట. అదేంటి ప్రభాస్ సినిమాలో ఏదైనా క్యామియో చేశాడా లేదా వాయిస్ ఓవర్ ఏమైనా ఇచ్చాడా అంటే.. కాంతారా చాప్టర్ 1 లో ప్రభాస్ నటించలేదు.. వాయిస్ ఓవర్ ఇవ్వలేదు. ప్రభాస్ లేటెస్ట్ సినిమా రాజా సాబ్ ట్రైలర్ కాంతారా చాప్టర్ 1 తో వస్తుంది. అంటే దసరాకి ట్రైలర్ రిలీజ్ ప్లాన్ చేశారు మేకర్స్. ఈ క్రమంలో కాంతారా చాప్టర్ 1 ప్రదర్శించే అన్ని సెంటర్స్ లో రాజా సాబ్ ట్రైలర్ రిలీజ్ చేస్తున్నారు. సో కాంతారా 1 చూడాలని వెళ్లిన ఆడియన్స్ కి ప్రభాస్ రాజా సాబ్ ట్రైలర్ ట్రీట్ కూడా ఉండబోతుంది. థమన్ మ్యూజిక్ హైలెట్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమాను మారుతి డైరెక్ట్ చేస్తున్నారు. సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ నటిస్తున్నారు. రాజా సాబ్ కి థమన్ మ్యూజిక్ కూడా మరో హైలెట్ అయ్యేలా ఉంటుందని అంటున్నారు. సో కాంతారా ఫ్యాన్స్ కి ప్రభాస్ ట్రైలర్ కూడా సర్ ప్రైజ్ చేయబోతుంది. రాజా సాబ్ సినిమా 2026 జనవరి 9న రిలీజ్ లాక్ చేశారు. సంక్రాంతికి ఆల్రెడీ చిరంజీవి, రవితేజ, శర్వానంద్ సినిమాలు వస్తున్నాయి. వాటికి రాజా సాబ్ గట్టి పోటీ ఇచ్చేలా ఉంది. ఇక కాంతారా ఒక డివోషనల్ కథతో వస్తుంది. ఈ ప్రీక్వెల్ లో రిషబ్ శెట్టి ఇంకా డెప్త్ గా కథ కథనాలు చెప్పబోతున్నారని తెలుస్తుంది. కాంతారా లో కాదు ఈ సినిమాలో కొన్ని ఎపిసోడ్స్ అయితే ఆడియన్స్ మైండ్ లో గుర్తుండిపోయేలా చేస్తాయట. సినిమాకు అజనీష్ లోక్ నాథ్ మ్యూజిక్ కూడా మరో హైలెట్ అని అంటున్నారు.

# 'జైలర్ -2' డేట్ లాక్ చేసిన సూపర్ స్టార్!



సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై పాన్ ఇండియాలో ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. %-%జైలర్%-% భారీ విజయం సాధించడంతో రెండవ భాగంగాపై అంచనాలు అంతంతకు రెట్టింపు అవుతున్నాయి. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా? అని ప్రేక్షకాభిమానులంతా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదరు చూస్తున్నారు. 'కూలీ' కూడా అంచనాలు అందుకోవడంలో విఫలమవ్వడంతో? 'జైలర్ 2' తో ఆలెక్కలన్నీ సరిచేస్తారని అభిమానులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో రజనీకాంత్ నోట రిలీజ్ డేట్ రావడం సంచలనంగా మారింది. ఈ చిత్రాన్ని జూన్ 12న రిలీజ్ చేస్తున్నట్లు రజనీకాంత్ కేరళ వెళ్లి తిరుగొస్తున్న సమయంలో ప్రకటించారు. ఇప్పుడీ అనూహ్య ప్రకటన అంతే సంచలనంగా మారింది. సాధారణంగా సినిమా రిలీజ్ తేదీని నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటిస్తుంది. రిలీజ్ తేదీల విషయంలో హీరోలు కల్పించుకోరు. నిర్మాణ సంస్థ చెప్పే వరకూ కూడా హీరో నోరు విప్పరు. ఒకవేళ హీరో లీక్ చేసినా నిర్మాణ సంస్థ చెప్పిన తర్వాతే చెబుతారు. ఈ నేపథ్యంలో రజనీ కేరళ టూర్ రిటర్న్ జర్నీలో చెప్పడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణ సంస్థ చేయాల్సిన పనిని రజనీ చేసారేంటి? అంటూ సోషల్ మీడియా వేదికగా విమర్శలొస్తున్నాయి. ఓ పెద్ద సినిమా రిలీజ్ తేదీని ఇంత సింపుల్ గా ఎలా ప్రకటిస్తారంటూ మరికొంత మంది వాదనలకు దిగుతున్నారు. ప్రకటన అన్నది ఓ సంచలనంగా ఉండాలి తప్ప ఇంత సింపుల్ గా ఉంటే ఎలా? అంటున్నారు. జూన్ టార్గెట్ గా పెట్టుకుని ప్రకటించిన తేదీ తప్ప ఇది కచ్చితమైన తేదీ కాదని అంటున్నారు. అయితే నిర్మాణ సంస్థ రజనీకాంత్ కి చెప్పకుండానే ఆయన ఇలా ప్రకటించారా? అంత సాహసం ఆయనెందుకు చేస్తారు? అని మరో వర్గం వాదిస్తోంది.మరి ఈ విమర్శ, వ్యతిరేకతకు తెర పడాలంటే నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అధికారికంగా క్లారిటీ ఇస్తే ఇలాంటి అనవసర చర్చకు తెరపడుతుంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 60 శాతం పూర్తయింది. పెండింగ్ చిత్రీకరన కూడా వీలైనంత త్వరగా ముగించాలని దిలీప్ అండ్ కో నిరంతనం పని చేస్తోంది. ఈ సినిమా షూటింగ్ మొదలైన నాటి నుంచి మధ్యలో విరామాలు కూడా ఇచ్చారు. కూలీ సినిమాతో పాటు షూటింగ్ జరగడం...ఆ సినిమా రిలీజ్ సమయంలో ప్రచారం కోసం రజనీ కాంత్ బ్రేక్ తీసుకోవడం తెలిసిందే

# ట్రెడిషనల్ లుక్ లో హీట్ పెంచుతున్న పాయల్..నడుము వయ్యారాలతో!




సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ వాడకం పెరిగి పోయిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా తమ ఉనికిని చాటుకోవడానికి నిత్యం శ్రమిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే జూనియర్లను మొదలుకొని సీనియర్ స్టార్ హీరోయిన్ల వరకు ప్రతి ఒక్కరు తమ అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచు కుంటున్నారు. ఇలా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకొని అటు దర్శక నిర్మాతల దృష్టిలో పడుతున్నారని చెప్పవచ్చు.. ఈ క్రమంలోనే అవకాశాల కోసం మరో హీరోయిన్ ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే తన అందాలతో హీట్ పెంచుతోంది. ఆమె ఎవరో కాదు పాయల్ రాజ్ పుత్.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే ఈమె.. గత రెండు మూడు రోజులుగా ట్రెడిషనల్ లుక్కులో దర్శనమిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా ధరించి.. దానికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ స్లీవ్ లెస్ డీప్ వీ నెక్ బ్లౌజ్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా బ్లౌజ్ లెహంగా మధ్య నడుమును హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.



ట్రెడిషనల్ లుక్ అంటూనే హాట్ లుక్ లో అందాలను ఆరబోస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు మరింత వైరల్ గా మారుతున్నాయి. పాయల్ రాజ్ పుత్ విషయానికి వస్తే.. 1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంపతులకు జన్మించారు. ఈమె తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవలే పాయల్ తన తండ్రిని కోల్పోయారు. ప్రస్తుతం తల్లితో కలిసి ఉంటున్నారు. చిన్ననాటి నుండే నటనపై మక్కువ ఉండడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సినీ రంగంలోకి అడుగు పెట్టింది. అలా పాయల్ హిందీ టెలివిజన్ సీరియల్ తో పాటు పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.. 2018లో తెలుగు సినిమా ఆర్ఎక్స్ 100 ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో కార్తికేయ హీరోగా వచ్చిన ఈ సినిమాలో పాయల్ ఒకవైపు హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు విలన్ గా చేసి తన నటనతో అబ్బురపరిచింది. ఆర్ఎక్స్ 100 సినిమాతో భారీ క్రేజ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఒకవైపు పంజాబీ, హిందీ చిత్రాలలో నటిస్తూనే మరొకవైపు తెలుగులో ఎన్టీఆర్:కథానాయకుడు, సీత, ఆర్డిఎక్స్ లవ్, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, జిన్నా, మాయ పేటిక వంటి చిత్రాలలో నటించింది. ఇక చివరిగా మంగళవారం సినిమాలో నటించి ఒక్కసారిగా భయపెట్టేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తమిళ్ లో కూడా సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.



# కనకవతి దయ, ధైర్యంతో లొంగదీసుకుంటుంది!



కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ ఇప్పుడో సంచలనం. వరుసగా పాన్ ఇండియా సినిమాలకు కమిట్ అవ్వడంతో నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. టాలీవుడ్ లో చేసింది ఒక్క సినిమా అయినా? నేచురల్ బ్యూటీ కనెక్ట్ వైనం సంథింగ్ స్పెషల్. అమ్మడికి తెలుగింట అప్పుడే ఫాలోయింగ్ అంతకంతకు పెరుగుతుంది. %-%కాంతార చాప్టర్ వన్%-% హిట్ అయితే? ఆ ఫాలోయింగ్ పీక్స్ కు చేరుతుంది. ఈ సినిమాపై తెలుగు ఆడియన్స్ లో భారీ అంచనాలున్న సంగతి తెలిసిందే. కన్నడ తర్వాత తెలుగులోనే ఆ రేంజ్ లో అంచనాలున్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ ఆకట్టుకుటుంది. గొప్ప పాత్రల్లో కనకవకతి ఒకరు: యువరాణి కనకవతి పాత్రలో రుక్మిణీ వసంత్ ఆహార్యం ఆకట్టుకుంటుంది. తాజాగా ఆ పాత్రను ఆడియన్స్ కు మరింత కనెక్ట్ చేసేలా రుక్మిణీ వసంత్ మరిన్ని వివరాలు రివీల్ చేసింది. తన కెరీర్ లోనే ప్రత్యేకంగా నిలిచిపోయే పాత్రల్లో కనకవతి పాత్ర ఒకటిగా నిలస్తుందని ధీమా వ్యక్తం చేసింది. మన జాన పద కళలను ముందుకు తీసుకెళ్లే అద్భుత మైన చిత్రంగా కొనియాడింది. - కనకవతి రాజవంశానికి చెందిన అమ్మాయి. కానీ ఆమెలో ఇసుమెత్తు కూడా గర్వం అనేది ఎక్కడా కనిపించదు. ఎంతో సున్నితమైన పాత్ర అది. కనకవతిలో ఉన్న దయ, దైర్యం చూసి ఎవరైనా లొంగిపోవాల్సిందే. ప్రేక్షకులకు కొత్త అనుభూతి: యువరాణి పాత్రలో కాస్తైనా పొగరుతనం కనిపిస్తుంది. కానీ ఈ యువరాణి మాత్రం అందుకు భిన్నంగా తెరపై కనిపిస్తుంది. యువరాణులు ఇలా కూడా ఉంటారా? అన్నంత కొత్తగా మలిచారు. సినిమాలో ప్రతీ సన్నివేశం ఎంతో అందంగా ఉంటుంది. ప్రేక్షకులు సినిమా చూస్తున్నంత సేపు ఓ కొత్త అనుభూతికి లోనవుతారంది. మొత్తానికి రుక్మిణి అనుకున్నది అనుకున్నట్లు జరిగితే? ఆమె పేరు అలియాస్ కనకవతిగా మారిపోవడం ఖాయం. ఈ సినిమాతో పాటు అమ్మడు మరిన్ని పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉంది. వరుసగా పాన్ ఇండియా చిత్రాలు: యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తోన్న 'డ్రాగన్' లో నటిస్తోంది. ఎంతో మంది హీరోయిన్లు ఉన్నా దర్శకుడు ప్రశాంత్ నీల్ రుక్మిణిని ఎంపిక చేయడం విశేషం.అలాగే యశ్ హీరోగా నటిస్తోన్న 'టాక్సిక్' లోనూ నటిస్తోంది. ఇలా వరుసగా మూడు పాన్ ఇండియా సినిమాల్లో నటించడంతో? రుక్మిణీ వసంత్ పేరు అంతటా సంచలనంగా మారింది. రుక్మిణి కన్నడిగా కావడంతోనే ఇన్ని అవకాశాలు వచ్చాయి? అన్నది కాదనలేని వాస్తవంగానూ కనిపిస్తోంది.

# అఖండ-2 రిలీజ్ డేట్ అండ్ ఓటీటీ డీల్‌పై బిగ్ అప్డేట్




నందమూరి ఫ్యాన్స్ ఎంతో ఈగర్‌గా చూస్తున్న మోస్ట్ వెయిటెడ్ సినిమా 'అఖండ-2'. మ్యాన్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం.. బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అఖండకు సీక్వెల్‌గా రూపొందబోతుండగా.. ప్రేక్షకుల్లో హై ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ఇక భారీ అంచనాల మధ్య అఖండ-2 చిత్రం సెప్టెంబర్ 25న రిలీజ్ కావాల్సి ఉండగా.. కొన్ని వర్క్ కంప్లీట్ అవ్వని కారణంగా పోస్ట్ పోన్ చేశారు మేకర్స్. అలాగే.. ఈ సినిమా వాయిదాపై బాలకృష్ణ కూడా స్పందిస్తూ.. అఖండ-2 డిసెంబర్‌లో రిలీజ్ అనుకుంటున్నాము. తమన్ సంగీతంపై మరింత సమయం కావాలని అన్నాడు. అఖండకు మించి అఖండ-2 50 రెట్లు బాక్సులు బద్దలైపోతాయి అంటూ చెప్పుకొచ్చారు. దీంతో ఈ సినిమా రిలీజ్ డేట్‌పై ఆడియన్స్‌లో క్యూరియాసిటీ నెలకొంది. ఈ క్రమంలోనే అఖండ-2 సినిమా రిలీజ్ డేట్‌పై ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాను డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు ఫిక్స్ అయ్యారట మేకర్స్. ఆల్మోస్ట్ ఈ డేట్ కన్ఫర్మ్ కాగా.. త్వరలోనే దీనిపై అఫీషియల్ పోస్టర్ రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమా ఓటీటీ హక్కులను ప్రముఖ సంస్థ జియో హాట్‌స్టార్ భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు టాక్. ఇక ఈ మూవీని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై ఎం తేజస్విని సమర్పణలో రామ్ అచంట, గోపీ అచంట నిర్మిస్తున్నారు. ఇందులో సంయుక్త, హర్షల్ కీలక పాత్రలో నటిస్తుండగా.. ఆది పినిశెట్టి విలన్‌గా కనిపించబోతున్నాడు.

## నేహాశెట్టి సాంగ్‌తో పాటు

# మరికొన్ని సీన్స్ యాడ్ చేయనున్న ఓజీ టీమ్.. ఎప్పటినుంచంటే?

: పవర్ స్టార్ పవన్ కల్యాణ్, డైరెక్టర్ సుజిత్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ఓజీ'.. భారీ అంచనాల మధ్య ఈరోజు (సెప్టెంబర్ 25, 2025) థియేటర్‌లోకి వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటుంది. పవన్ కల్యాణ్‌ను మాస్ అండ్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో చూసిన ఫ్యాన్స్‌కు ఇది ఫుల్ మీల్స్ ట్రీట్ అని చెప్పుకోవచ్చు. అయితే.. ఓజీ సినిమాలో పలు సీన్స్ కట్ అయిన కారణంగా అభిమానులు కాస్త నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో నేహా శెట్టి స్పెషల్ సాంగ్ ఒకటి. ఓజీలో నేహా ఓ స్పెషల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు.. నేహా శెట్టి కూడా అఫీషియల్‌గా ఓ ఈవెంట్‌లో ప్రకటించింది. అయితే.. సినిమాలో ఆమె కనిపించకపోయే సరికి కాస్త నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు అభిమానులు. ఈ క్రమంలోనే వారికి కిక్ ఇచ్చే అప్డేట్ ఒకటి వచ్చింది. నేహా శెట్టి స్పెషల్ సాంగ్‌తో పాటు పలు సీన్స్ ఈ సోమవారం నుంచి యాడ్ చేయనున్నట్లు ఓ ట్వీట్ వైరల్ అవుతుంది. దీంతో మరోసారి థియేటర్స్‌కు వెళ్లి రచ్చ చేయాల్సిందే అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.

